నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 23-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 64 పేజీలు:6 వెల: రూ.1/-

పనికిరాని పాత చట్టాల రద్దుకు నిర్ణయం : కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:దేశ ప్రజలకు అంతగా ఉపయోగంలో లేని పురాతన చట్టాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఇలాంటి పలు చట్టాలు ప్రజలకు, వ్యవస్థకు అసౌకర్యకరంగా తయారయ్యాయని, ఈ చట్టాలను తొలగించి ప్రజలకు ప్రశాంత జీవనం అందించాలని ప్రధాని మోదీ యోచిస్తున్నారని ఆయన చెప్పారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్?లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కొన్ని చట్టాలు ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతున్నాయని, ఇలాంటి చట్టాలు వారికి భారంగా మారుతున్నాయని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు సరిపోని, ప్రజలకు అవసరం లేని పురాతన చట్టాలు ఉండికూడా ఎలాంటి లాభలేనందున వాటిని తొలగించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు భారంగా తయారైన అనేక చట్టాలను అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఇలాంటి 1500 చట్టాలను తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు.

థియేటర్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలి.. సీపీ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, అక్టోబర్ 22:సినిమా థియేటర్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలోని పలు సినిమా థియేటర్ల యజమానులకు పోలీసులు నోటీసులు అందించారు. రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల థియేటర్ యజమానులతో సీపీ స్టీఫెన్ రవీంద్ర సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. తప్పనిసరిగా థియేటర్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. లైసెన్సులు రెన్యువల్ చేసుకోకుంటే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రద్దీగా ఉండే రోడ్లపై ఉన్న థియేటర్లు టైమ్ షెడ్యూల్ పాటించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. థియేటర్ల ఎదుట ట్రాఫిక్ జామ్ అవకుండా చూసుకోవాలని, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని చెప్పారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ జీవితం ఇక కనుమరుగే : మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 22: మునుగోడు ఎన్నికల తరువాత కోమటిరెడ్డి బ్రదర్స్‌కు రాజకీయ జీవితం కనుమరుగు ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా నాంపల్లిలో మీడియాతో మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని ఆరోపించారు.

నియోజకవర్గ ప్రజలు ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టి బీజేపీలో చేరి ఎన్నికలకు కారకులైన రాజగోపాల్ రెడ్డిని అడుగడుగున ప్రజలు నిలదీస్తున్నా సిగ్గు లేకుండా తిరుగుతున్నాడని విమర్శించారు. గడిచిన ఎనిమిదేండ్లలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి మేలు చేసిందో చెప్పకుండా ఓట్లు అడగడం దారుణమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న గొర్రెల పంపిణీ పథకాన్ని బీజేపీ నాయకులు అడ్డుకొని గొల్ల కురుమల పొట్ట కొట్టారని పేర్కొన్నారు.

ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామరక్ష అని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు అడ్డదారులు తొక్కుతున్న బీజేపీ నాయకుల వద్ద కోట్ల రూపాయలు అధికారుల తనిఖీల్లో దొరుకుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఓటమి భయంతో అరాచకంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఉత్సాహంగా పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

ఖమ్మం, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా పోలీస్ టీమ్ ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది.

శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ శిక్షణ కేంద్ర మైదానంలో రెండు పోలీస్ టీమ్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వీనిత్ క్రికెట్ మ్యాచ్ తిలకించారు.

మొదటగా కోచ్ మతీన్ టాప్ వేసారు. టాస్ గెలిచిన రాయల్ చాలెంజ్ పోలీసు జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. పోలీస్ కమిషనర్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 66 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన వారియర్ జట్టు 8.2 ఓవర్లలో 67 పరుగులు చేయడంతో వారియర్ పోలీస్ జట్టు విజయం సాధించింది.

ఇరు జట్లు పోటా పోటీగా తలపడటంతో మ్యాచ్ ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. నిత్యం బిజీగా ఉండే పోలీసులు కొంతసేపు ఆహ్లాదకరంగా గడిపారన్నారు. పోలీసుల మధ్య మంచి కో ఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించామని, ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆట విడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాడఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీ లు రామోజీ రమేష్ , అంజనేయులు, భస్వారెడ్డి, వేంకటేశ్, ప్రసన్న కుమార్, రహెమాన్, వెంకటస్వామి, రవి, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

యాదవులు, కుర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.. మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 22:యాదవులు, కుర్మలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద ఈనెల 26వ తేదీన మన్నెగూడలోని ఃఓఖీ సార్థ కన్వెన్షన్ లో జరిగే యాదవ కుర్మల ఆత్మీయ సమ్మేళనం బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ జనాభా పరంగా యాదవ కుర్మలు పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంకు ముందు యాదవ, కుర్మలను కేవలం ఓటు బ్యాంకు లాగానే చూశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ యాదవులకు రాజకీయంగా పెద్దపీట వేశారని తెలిపారు. అదేవిధంగా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 11 వేల కోట్ల వ్యయంతో సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల యూనిట్ ల లబ్ధిదారుల ఖాతాల్లోకి పైలెట్ ప్రాజెక్ట్ గా నగదు బదిలీని చేపడితే ఃఏఖ నేతలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి నిలిపి వేయించారని ఆరోపించారు. దీంతో యాదవ, కుర్మల వ్యతిరేకి ఃఏఖ అని రుజువైంద న్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఃఏఖ కి తగిన గుణపాఠం చెప్పాల న్నారు. యాదవులు, కుర్మల ఐక్యతను చాటి చెప్పేందుకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, కార్పొరేటర్ రసాల వెంకటేష్, యాదవ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, నల్లగొండ జిల్లా ఆఅటా చైర్మన్ వట్టెపు జానయ్య, నాయకులు పెద్ద బోయిన శ్రీనివాస్, సోమన బోయిన సుధాకర్, కదారి అంజయ్య, ఐలేష్ యాదవ్, రాజారాం, శ్రీహరి, గోసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి.. మోదీకి కేటీఆర్ డిమాండ్

రంగారెడ్డి, అక్టోబర్ 22:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మోదీ పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరగ్గొడుతున్నాడని ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని మోదీని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో నిర్వహించిన లారీ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్రంలో సరుకు రవాణా రంగం సమస్యలను అర్థం చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. కానీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి సరుకు లేదు. మాట్లాడితే ఇతరుల మీద నెపాన్ని తోసేస్తారు. ముడి చమురు ధర పెరగలేదు కానీ.. పెట్రోల్ ధరలు పెరిగాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్ రేట్ల విషయంలో పన్నులు పెంచలేదు. కేంద్రమే అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ విధించి, రూ. 30 లక్షల కోట్లను తీసుకుంది. రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా మొత్తం వారే తీసుకుంటున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

పెట్రోల్ ధరలు తగ్గించాలని ఒక ప్రెస్‌మీట్‌లో కేసీఆర్‌ను ఓ జర్నలిస్టు అడిగారు. పెంచిన సన్నాసే తగ్గించాలని కేసీఆర్ చెప్పారు. మోదీని డిమాండ్ చేస్తున్నా.. దోచుకున్నది చాలు.. ఇకనైన సెస్సులు రద్దు చేసి లీటర్ పెట్రోల్‌ను రూ. 70కి, లీటర్ డీజిల్‌ను రూ. 65కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రూడాయిల్ ధరలు మారలేదు. కానీ అడిషనల్ డ్యూటీలు, సెస్సులు వేసి సామాన్యుడి నడ్డీ విరగ్గొడుతున్నడని మోదీపై కేటీఆర్ మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడు అన్నిరేట్లు పెరుగుతాయి. నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మాటలు పెద్దవి పెద్దవి మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. ఒక్కడు ధనవంతుడైతే నల్లగొండ రూపురేఖలు మారుతాయా? అని ప్రశ్నించారు. సిలిండర్ ధర ఒకప్పుడు రూ. 400 ఇవాళ మాత్రం రూ. 1200లకు పెరిగింది. ఆయిల్ కంపెనీలకు రూ. 22 వేల కోట్ల రాయితీలు ఇచ్చారు. ఆయిల్ కంపెనీలకు రాయితీలు ఇస్తావు.. ఆడబిడ్డలకు ఎందుకు రాయితీలు ఇవ్వరు అని ప్రశ్నించారు. ఉచిత పథకాలు మంచిది కాదని అంటారు. కానీ కార్పొరేట్ గద్దలకు పదకొండున్నర లక్షల కోట్లు మాఫీ చేసింది. కానీ అదే రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. అన్ని వర్గాలను మోదీ మోసం చేశారు. ఎనిమిదేండ్లలో మోదీ ఏం సాధించలేదు. దేశం కోసం మోదీ ఏం చేయలేదు. అన్ని కంపెనీలను అమ్ముతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

తెలంగాణలో ఇవాళ పరిశ్రమలు పెరుగుతున్నాయి. ఉత్పత్తి అవకాశాలు పెరుగుతున్నాయి. సరుకు రవాణా అవకాశాలు పెరుగుతున్నాయి. మరింత డిమాండ్ వస్తది మీ రంగానికి. రాష్ట్రం ప్రశాంతంగా ఉంటే ఉత్పత్తి, సంపద పెరుగుతుంది. అందరూ బాగుంటారు. అందరి మీ ముఖంలో చిరునవ్వు ఉండాలి. అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. చిల్లరమల్లర రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెప్పాలి. లారీ డ్రైవర్లను, యజమానులను, కార్మికులను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం. మాకు పేదలు కావాలి.. పెద్దలు కావాలి. మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

అభివృద్ధే కులం.. సంక్షేమమే మతం.. జనహితమే అభిమతం..

అభివృద్ధే మా కులం.. సంక్షేమమే మా మతం.. జనహితమే మా అభిమతం.. అని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎనిమిదేండ్ల కింద తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కేసీఆర్ చెప్పింది ఒక్కటే. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తేనే మన జన్మ ధన్యమైతదని చెప్పారు. కులం, మతలం అని చూడలేదు. అభివృద్ధే కులం, సంక్షేమమే మతం, జనహితమే మన అభిమతం అని చెప్పి ముందుకు పోతున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడలో నిర్వహించిన లారీ యజమానుల, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇవాళ తెలంగాణలో దేశంలో ఎక్కడాలేని సంకక్షేమ పథకాలు అమలవుతున్నాయి. పేదరికమే ప్రతిపాదికగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పారిశ్రామికవేత్తల నుంచి మొదలుకొంటే కార్మికులు, శ్రామికుల బాగోగులు చూస్తున్నాం. నాడు ఉద్యమంలో ఉన్న సమయంలో.. మా దోస్తులు అనేవారు. మీకు తెలంగాణ వస్తే రాష్ట్రనాన్ని ముందుకు తీసుకుపోయే దమ్మున్న నాయకత్వం మీకు ఉందా? అని అడిగేవారు. కానీ ఇవాళ చూస్తుంటే ప్రపంచంలో ఉన్న నగరాలను దాటుకొని, మన హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చింది. అది మన దమ్ము. మన కేసీఆర్ నాయకత్వ పటిమకు ఈ అవార్డు నిదర్శనమని కేటీఆర్ చెప్పారు.

ఇవాళ కరెంట్ కోసం తిప్పలు లేదు. విద్యుత్ లేక ఆగమాగం అయిపోయిన పరిశ్రమలకు, వ్యవసాయానికి, గృహ వినియోగానికి ఇవాళ నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నాం. కరెంట్, తాగునీటి సమస్య పరిష్కరించాం. దశాబ్దాల నుంచి ఉన్న ఫ్లోరోసిస్ వ్యాధిని రూపుమాపాం. వ్యవసాయం పండుగలా మారింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నాం. కాళేశ్వరం కట్టాం. పాలమూరు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇవాళ మూడున్నర కోట్ల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ఇది కదా తెలంగాణ దమ్ము అని కేటీఆర్ స్పష్టం చేశారు.

కాంట్రాక్టుల కోసం ప్రజల సంక్షేమాన్ని మరచిన రాజగోపాల్ రెడ్డి: కూసుకుంట్ల

హైదరాబాద్, అక్టోబర్ 22:మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుడు ఉన్నారని గుర్తుచేస్తున్నారు. కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు.

సంస్థాన్ నారాయణపురం మండంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. టీఆర్ఎస్‌కు ఓట్లేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇక నాంపల్లి మండలం చిట్టెంపహాడ్‌లో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌తో కలిసి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రోడ్ షో నిర్వహిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయారని విమర్శించారు. ఆయన స్వార్థం వల్లే మునుగోడు ఉపఎన్నిక జరుగుతున్నదన్నారు. నాలుగేండ్లుగా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. టీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రాజగోపాల్ రెడ్డిని ప్రజలు రాజకీయ సమాధి చేస్తారన్నారు. చండూరు మండలంలోని బంగారిగడ్డ, తుమ్మలపల్లి గ్రామాల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే బాల్క సుమన్ వాడవాడనా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

నిర్మల్ జిల్లాలో దొంగనోట్ల కలకలం.. ఇద్దరు అరెస్ట్..

నిర్మల్, అక్టోబర్ 22:తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లాలో దొంగనోట్ల కలకలం చోటుచేసుకుంది. దొంగ నోట్లను తయారు చేస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖైం సాలో కొందరు వ్యక్తులు యూట్యూబ్ లో చూసి నకిలీ కరెన్సీని ప్రింట్ చేస్తు న్నారు. ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నకిలీ కరెన్సీని తయారు చేస్తున్న ఇద్దరు నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. అనంతరం వీరి వద్ద నుండి ప్రింటర్లు, ల్యాప్ టాప్లను స్వాధీనం చేసుకున్నారు.

మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లతో చిన్నవయస్సులోనే రోగాలు: మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, అక్టోబర్ 22: మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల చిన్నతనంలోనే ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రపంచాన్ని భయపెడుతున్న రొమ్ము క్యాన్సర్ విషయంలోనూ ఇదే జరుగుతుందన్నారు. ఒకప్పుడు పెద్ద వయస్సులో మాత్రమే కనిపించే ఈ మహమ్మారి నేడు 30-40 ఏండ్ల వయస్సు వారిలోనూ కనిపిస్తున్నది ఆందోళన వ్యక్తంచేశారు. వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ నెల సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్ వద్ద నిర్వహించిన అవగాహన నడన, మారథాన్ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా మారథాన్ నిర్వహించడం మంచి ఆలోచన అన్నారు. జిల్లాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చాపకింద నీరులా విస్తరిస్తున్న రొమ్ము క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలను కాపాడేందుకు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్నారని చెప్పారు. మారథాన్‌లో పాల్గొన్నవారికి అభినందనలు తెలిపారు.

గత ఐదేండ్లలో చూస్తే దేశంలో బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని చెప్పారు. గర్భాశయ క్యాన్సర్ కంటే ఈ కేసులే ఎక్కువగా ఉంటున్నాయని వెల్లడించారు. 40-50 ఏండ్ల మధ్య వయస్సు గల మహిళలు ఎక్కువగా రొమ్ము కేన్సర్ బారిన పడుతున్నారు. వ్యాధికి సంబంధించిన అవగాహన లేకపోవడంతో అడ్వాన్స్‌డ్ దశలో నిర్ధారణ జరుగుతుందని, దీంతో చికిత్స అందించడం కష్టంగా ఉంటున్నదని తెలిపారు. 70 శాతం కేసుల విషయంలో ఇలా జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రారంభదశలోనే వ్యాధిని గుర్తిస్తే వంద శాతం ప్రాణాలు కాపాడవచ్చన్నారు. జంక్ ఫుడ్, ప్లాస్టిక్ వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలు వ్యాధికి కారణమవుతున్నాయని చెప్పారు. మహిళల్లో కాన్సర్ వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయన్నారు.

క్యాన్సర్ నియంత్రణ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని మంత్రి చెప్పారు. మొబైల్ స్క్రీనింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. లక్షణాలు ఉన్నవారిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఒక్కో నెలలో సగటున ఆరు క్యాంపులు నిర్వహించి 800 మంది వరకు పరీక్షలు చేస్తున్నామన్నారు. నిర్ధారణ అయిన వారిని మెరుగైన చికిత్స కోసం ఎంఎన్‌జే దవాఖానకు పంపిస్తున్నామని వెల్లడించారు. చికిత్స విషయంలో ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నదని పేర్కొన్నారు.

క్యాన్సర్ చికిత్స పై తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం రు. 750 కోట్లు వెచ్చించిందని వెల్లడించారు. అన్ని రకాల క్యాన్సర్లకు సమగ్రమైన చికిత్సలు అందిస్తున్నది చెప్పారు. ఎంఎన్‌జేలో కొత్తగా రూ.30 కోట్లతో ఎనిమిది మాడ్యులర్ థియేటర్లు ప్రాంభించామన్నారు. ఇందులో ఒకటి రోబోటిక్ థియేటర్ కావడం విశేషమన్నారు. ఎంఎన్‌జే దవాఖానను రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పీజీ మెడికల్ ప్రవేశాలకు నీట్ అర్హత మార్కుల తగ్గింపు.. 27 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

వరంగల్, అక్టోబర్ 22(నేటినిజం ప్రతినిధి): పీజీ మెడికల్ నీట్ కటాఫ్ స్కోర్ తగ్గడంతో అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ నారాయణరావు ఆరోగ్య వి జ్ఞాన విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం శనివారం పీజీ మెడికల్ కన్వీనర్ అదేవిధంగా యాజమాన్య కోటా సీట్ల దరఖాస్తుకు మరో ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నీట్-2022 పీజీ అర్హత కటాఫ్ స్కోరును 25 పర్సంటైల్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జనరల్ అభ్యర్థులు 25 పర్సెంటైల్ 201 మార్కులు, ఎస్సీ,ఎస్టీ, ఓబీసీకి 15 పర్సెంటైల్ 186 మార్కులు, దివ్యాంగులకు 20 పర్సంటైల్ 169 మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హత సాధించారు.

కటాఫ్ మార్కులు తగ్గించడంతో అర్హత పొందిన విద్యార్థులు కన్వీనర్ కోటా, సీట్లకు ఈనెల 23వ తేది ఉదయం 8 గంటల నుండి 26వ తేది సాయంత్రం 5 గంటల వరకు అదేవిధంగా యాజమాన్య కోటా సీట్లకు ఈనెల 24వ తేది ఉదయం 8 నుండి 27వతేది సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. మరింత సమాచా?ంనికి యూనివర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కెఎన్ఆర్‌యుహెచ్ఎస్.తెలంగాణ.జీఓవి.ఇన్‌ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ షాక్‌తో.. ముగ్గురు మృతి

హైదరాబాద్, అక్టోబర్ 22:విద్యుత్ షాక్ తో ముగ్గురు మృతిచెందిన విషాద ఘటన ఒడిషా రాష్ట్రంలో చోటుచేసుకుంది. రాష్ట్రంలోని కియోంజర్‌లో విద్యుత్ తీగలు తగిలి ముగ్గురు మేకల కాపరులు మృతిచెందారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అక్షరాల కోసం కన్న కాళోజీ స్వప్నం సంధ్యగా....

అక్షరాల తోవ పురస్కారం-2023

మూడు ఉత్తమ కథలకు సమాన బహుమానములు :
ఒక్కొక్క కథకు 2000/- నగదు మరియు అక్షరాల తోవ పురస్కారం

ప్రతి సంవత్సరం జరిగే ఈ కథల పోటీల్లో....

నిబంధనలు :

- కవ్వత, స్త్రీజనాత్మక కలిగిన కథలు మాత్రమే ఈ పోటీకి పంపగలరు.
- పోటీకి లంపబడేవి పద్నుగురూ స్వీకరించబడ్డు.
- కథలు పీడీఎఫ్ రూపంలోనే పంపించాలి. (a4 పైజీలో 5 పేజీలు కథలు) (పేజీ రాత కథలు తిరస్కరించబడును.)
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం అయిన కథలు కాకుండా ఈ పోటీ కోసం ప్రత్యేకంగా రాసినవై ఉండాలి.
- ఒక రచయిత ఒక్క కథ మాత్రమే పంపించాలి.
- రచన చేతి అక్షరంగా, అక్షరం కాదని పోటీపత్రం జత చేయాలి. రచయిత వివరాలు పోటీపత్రంలోనే పేర్కొనాలి.
- ఈ పోటీకి సంబంధించి న్యాయ నిర్ణేతలే తుది నిర్ణయం. ఎటువంటి ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- మీ కథలను 30 నవంబర్ 2022వ తేదీ లోపు క్రింద తెలుపబడిన చిరునామాకు పోస్ట్ / కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి.

పంపా పాపిహ్య సేవలో...
అక్షరాల తోవ ఖమ్మం
ఓ.నెం. 339/2018

నామా పురుషోత్తం - 9866645218
రామదేశి శ్రీనివాస్ - 9010972169
రాచమల్ల ఓపేందర్ - 9849277968

మీ కథలను పంపాల్సిన చిరునామా :
రాచమల్ల ఓపేందర్, స్టార్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శాంతినగర్ ఎదురుగా, స్టేషన్‌రోడ్, ఖమ్మం - 507001.
సెల్ : 9849277968

చరిత్రలో నేటినిజం



(అక్టోబర్ 23 నటుడు ప్రభాస్ పుట్టినరోజు..)

-రాధశ్రీ

సెల్:9494481210

యుద్ధాల్ని నిలువరించడంలో ఐరాస చొరవ నామమాత్రమేనా ?

(24 అక్టోబర్ "ఐరాస ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా)

రెండవ ప్రపంచయుద్ధం (1939 – 45) నేర్పిన గుణపాఠాలను పునాదులుగా చేసుకొని 26 జూన్ 1945 రోజున 51 దేశాలు నిర్ణయం తీసుకోవటంతో 24 అక్టోబర్ 1945 రోజున ఐక్యరాజ్యసమితి (ఐరాస) స్థాపించబడడం అనివార్యంగా జరిగిపోయాయి. 'యునైటెడ్ నేషన్స్ (యూయన్)' అనే పదాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ రూపొందించారు. అమెరికాలోని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఐరాసలో నేడు 193 (రెండు పరిశీలన దేశాలుగా ఉండగా) దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందని నార్థ్ సైప్రస్, సొమాలిల్యాండ్, అబ్కాజియా లాంటి రాజ్యాలకు ఐరాస సభ్యత్వం ఇవ్వలేదు. వాటికన్ సిటీ, పాలస్టైన్‌లు సభ్యత్వాన్ని పొందలేదు.

ప్లాటినమ్ జుబ్లీ మైలురాయి దాటిన ఐరాస:

గత 76 సంవత్సరాలుగా ప్రపంచదేశాల మధ్య మధ్యవర్తిత్వం వహిస్తూ, పలు వివాదాల పరిష్కారానికి నిర్విరామం కృషి చేస్తూ, మానవాళికి కరోనా మహమ్మారి లాంటి ప్రకృతి విపత్తు జరిగినపుడు ప్రజలను చైతన్య పరిచే ఐక్యరాజ్యసమితి 'ప్లాటినమ్ జుబ్లీ వేడుకలు' చేసుకునే స్థాయికి ఎదగడం విశ్వజనావళికి సంతోషదాయకం. ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతియేటా 24 అక్టోబర్ రోజున సభ్యదేశాలు "ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ మానవాళిని కోవిడ్–19 కల్లోల పరుస్తున్న వేళ, దేశాలన్ని ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న అకాలంలో ఐరాస 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవలసి వస్తున్నది. అత్యవసర సమయాల్లో సత్వరమే స్పందిస్తూ, ప్రపంచ దేశాలకు తగు పరిష్కారాలను సూచిస్తూ, ప్రపంచశాంతి స్థాపన యజ్ఞంలో తన వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న ఐరాస సేవలు ప్రశంసనీయమని కొనియాడబడుతున్నది.

యూయన్ ప్రధాన అంగాలు:

ఐరాస అధికార భాషలుగా అరాబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్‌లు గుర్తించబడ్డాయి. ఐరాసలో ముఖ్యమైన 6 విభాగాలలో యూయన్ జనరల్ అసెంబ్లీ, సెక్యూరిటీ కౌన్సిల్, ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్, సెక్రటేరియట్ మరియు ట్రస్టీషిప్ కౌన్సిల్‌లు (క్రియాశీలంగా లేదు) వస్తాయి. ఐరాసకు అవసరమైన నిధులను సభ్యదేశాలే అందిస్తాయి. ఐరాసలో ముఖ్య ఏజన్సీలుగా యునిసెఫ్, ఐయల్ఓ, యఫ్ఏఓ, డబ్ల్యూహెచ్ఓ, ఐయంయఫ్, వరల్డ్ బ్యాంక్ లాంటి 15 ఏజన్సీలు తమ తమ విధులను నిర్వహిస్తున్నాయి.

అంతర్జాతీయ శాంతి స్థాపనలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్న యుయన్ఓ భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)లో ఐదు అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యులుగా వీటో పవర్‌ను కలిగి ఉంటాయి. భద్రతా మండలిలో మరో 10 దేశాలకు 2 సంవత్సరాల వ్యవధితో తాత్కాలిక వీటో లేని సభ్యత్వాన్ని కల్పిస్తారు. ఇటీవల ఇండియా తాత్కాలిక సభ్యత్వ దేశంగా చేరడం జరిగింది. ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ముఖ్య పరిపాలనాధికారిగా (సిఏఓ) సేవలందిస్తున్నది ఐరాస. నిర్దేశిత నియమాలను తీవ్రంగా ఉల్లంఘించిన దేశాన్ని భద్రతా మండలి సిఫార్సుతో జనరల్ అసెంబ్లీ ఆ దేశ సభ్యత్వాన్ని రద్దు కూడా చేయవచ్చు.

ఐరాస విధులు, లక్ష్యాలు:

ఐరాస ప్రధాన విధుల్లో అంతర్జాతీయ శాంతి, భద్రతల స్థాపన, దేశాల మధ్య స్నేహబంధాలను నెలకొల్పడం జరుగుతున్నది. దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మానవీయ సమస్యకు పరిష్కారాలు చూపుతూ, మానవహక్కులను కాపాడుతూ మౌళిక స్వేచ్ఛను కల్పించడం జరుతున్నది. విశ్వమహమ్మారి విజృంభన వేళ ప్రజలను జాగృత పరచడం, పర్యావరణ కాలుష్య నియంత్రణ, భూగోళాన్ని పరిరక్షించడం లాంటి అతి ముఖ్యమైన అంశాలలో ప్రపంచదేశాలను చైతన్య పరచడం జరుగుతున్నది. దేశాల మధ్య సమానత్వం, నమ్మకాలను గౌరవించడం, దేశ అంతర్గత సమస్యలకు దూరంగా ఉండడం, సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం లాంటి సూత్రాల ఆధారంగా ఐరాస పని చేస్తున్నది.

యూయన్ అలంకారప్రాయ సంస్థగా మిగులుతోందా ?

ఆవిర్భావం నుంచి నేటి వరకు ఐరాస నిర్వహించిన పాత్ర ప్రశంసనీయంగా ఉంటూనే కొన్ని సందర్భాలలో నిరాశనే మిగిల్చిందని చరిత్ర చెబుతోంది. అనేక ఆటంకాలు, సవాళ్ల నడుమ తన ఉనికిని చాటుకుంటూ, ప్రపంచదేశాలలో శాంతి స్థాపన దిశగా అడుగులు వేస్తున్నది. ఐరాస చరిత్రలో ఎన్ని మైలురాళ్ళు దాటినా, కొన్ని విషమ పరిస్థితులలో తగు న్యాయం చేయలేక పోయిందనే విమర్శలను మూటకట్టుకుంది. కోవిడ్–19 ప్రారంభ దశలో ఐరాస – డబ్ల్యూహెచ్ఓ సరైన సమయంలో స్పందించలేక పోయిందని, వూహాన్‌లో(చైనా) కరోనా పుట్టుకను గుర్తించినప్పటికీ, చైనాను కాపాడేలా ప్రపంచదేశాలను సకాలంలో జాగృత పరచలేక పోయిందనే విమర్శలను ఎదుర్కొనడం మనకు ఇంకా గుర్తుంది. అమెరికా ఇరాక్‌ల మధ్య వివాదం, సూడాన్‌లో జన మరణాలను అరికట్టుటలో ఐరాస విఫలమైందని తెలుస్తున్నది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేస్తున్న నేటి భీకర ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని నిలువరించడంలో ఐరాస తోసుకున్న చొరవ నామ మాత్రమే విధితమవుతున్నది. ఐరాస ఎదుర్కొంటున్న సవాళ్ళలో పేదరికం, అనారోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం, దేశాల మధ్య సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, హింస, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, అయుధ సంపత్తి విస్తరణ లాంటివి ముఖ్యమైనవి గుర్తించబడినవి. అమెరికా, చైనాల మధ్య నెలకొన్న ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం ఐరాస లక్ష్యాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ఐరాస భద్రతా మండలిలో ఇండియాకు శాశ్వత సభ్యత్వ కల్పించే మార్గంలో చైనా మాత్రమే అడ్డుపుల్లలు వేస్తున్నది. అగ్రరాజ్యాల ఆదిపత్య ధోరణినితో ఐరాస కార్యదక్షత అయోమయంలో పడుతున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆయుధాలతో అగ్రరాజ్య స్థాయి సాధ్యపడదని, విశ్వమానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే పెద్దరికం అవుతుందని దేశాలు గుర్తించాలి. ప్రపంచశాంతి స్థాపనలో ఐరాస పెద్దన్నలా నిలబడి, దేశాల మధ్య విభేదాలను చెరిపి, అవసరమైతే కొరడా జులిపి, సహకార భావనను పెంచి, ప్రపంచ కుగ్రామాన్ని సుందర ఆవాస ప్రదేశంగా నిర్మించాలని ఆశిద్దాం. ఐరాసను గౌరవిద్దాం, ప్రపంచశాంతికి పునాదులు వేద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం

మెదక్, అక్టోబర్ 22: నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె .సి.ఆర్. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశ్యంతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పోచారం ప్రాజెక్ట్ లో 6 లక్షల 28 వేల రొయ్యలు , 12 లక్షల 48 వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్య కారుల అబి, వృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తు ఉచితంగా చేప పిల్లలను కట్ల,రవ్వ, బొచ్చ వంటి పెంపకానికి అనువుగా ఉన్న చేప పిల్లలను అందజేస్తున్నదని అన్నారు. రాబోయే కాలంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో విత్తనోత్పత్తి చేసి ఇక్కడే చేప పిల్లలను చెరువులో వదులుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

గతంలో మత్స్య సంపద అంటే ఆంధ్రా లోనే ఉండేదన్న భావన ఉండేదని, కాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసి వర్షపు నీటిని ఒడిసి పట్టడం, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులను నింపడం, వాటిలో ఉచితంగా చేప పిల్లలను, రొయ్యలను వదలడం ద్వారా మత్స్య సంపదను పెంచి చరిత్రను తిరగ రాశారని అన్నారు. సంపదను సృష్టించి అందరు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, కాబట్టి ఆయా చెరువుల పరిధిలో ఉన్న బెస్తవారు, ముదిరాజ్ లు, నూతనంగా మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేసుకొని చేపపిల్లల పెంపకంలో ముందుండాలని అభిలషించారు.జిల్లాలో ఘనపూర్, కొంటూర్ , హల్దీ వాగు వంటి చెరువులతో పాటు చెక్ డ్యామ్ లు ఉన్న దగ్గర 5 కోట్ల 4 లక్షల చేప చేప పిల్లలను పెంచడం జరుగుతున్నదని అన్నారు. ఒకప్పుడు చేపలు కనబడని తెలంగాణాలో నేడు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అధికంగా చేపలు ఆహారంగా తీసుకొంటున్నారని, ఇది మత్స్యకారుల అభివృద్ధికి ఊతం ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధ్వర్యంలో "మెగా రక్త దాన శిబిరం"

– పోలీస్ అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎస్పీ డా. వినీత్. జి

– రక్తదానం మహాదానం, రక్తదానంపై అపోహలు వద్దు: ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22 (నేటినిజం ప్రతినిధి) :పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కొత్తగూడెం డిఎస్పీ వెంకటేశ్వర బాబు ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా. వినీత్. జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేద ప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం, ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. తలసేమియా, క్యాన్సర్, హిమోఫీలియా, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అని అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ వెంకటేశ్వర బాబు మరియు సబ్ డివిజన్ పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. అదేవిధంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత కు ప్రజలందరికీ కృతజ్ఞతలు, తెలిపారు. డిఎస్పీ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ స్వామి, సిఐలు రమాకాంత్, సత్యనారాయణ, రాజు, అబ్బయ్య, వసంత్ కుమార్, ఆర్ఐలు దామోదర్, కామరాజు, ఎస్సైలు, డాక్టర్ రవిబాబు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాలకు సంబంధించి పోటీ వ్యతిరేక విధానాలకుగానూ గూగుల్ పై రూ.1337.76 కోట్ల జరిమానా విధించిన సి సి ఐ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: (సి సి ఐ) గూగుల్ సంస్థకు రూ.1,337.76 కోట్ల జరిమానా విధించింది. నిర్ణీత కాలవ్యవధిలోగా గూగుల్ తన విధానాన్ని మార్చుకోవాలని సిసిఐ ఆదేశించింది.

స్మార్ట్ మొబైల్ పరికరాలకు అనువర్తనాలు (అప్లికేషన్ లు) , ప్రోగ్రామ్ లను రన్ చేయడానికి ఆపరేటింగ్ సిస్టమ్ (ఓ ఎస్) అవసరం అవుతుంది. ఆండ్రాయిడ్ అనేది 2005లో గూగుల్ కొనుగోలు చేసిన అటువంటి మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ లలో ఒకటి. తక్షణ విషయం గా సిసిఐ ఈ ఆండ్రాయిడ్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ లైసెన్సింగ్ , గూగుల్ కు చెందిన వివిధ యాజమాన్య మొబైల్ అప్లికేషన్ల (ఉదా. ప్లే స్టోర్, గూగుల్ సెర్చ్, గూగుల్ క్రోమ్, యూట్యూబ్ మొదలైనవి) వివిధ విధానాలను పరిశీలించింది.

దీని కోసం, సిసిఐ ప్రస్తుత విషయంలో ఐదు సంబంధిత మార్కెట్లను ఈ క్రింది విధంగా వివరించింది:

భారతదేశంలో స్మార్ట్ మొబైల్ పరికరాల కోసం లైసెన్స్ చేయగల ఓ ఎస్ కోసం మార్కెట్‌భారతదేశంలో ఆండ్రాయిడ్ స్మార్ట్ మొబైల్ ఓ ఎస్ కోసం యాప్ స్టోర్ కుమార్కెట్

భారతదేశంలో సాధారణ వెబ్ శోధన సేవల కోసం మార్కెట్‌భారతదేశంలో నాన్– ఓ ఎస్ నిర్దిష్ట మొబైల్ వెబ్ బ్రౌజర్ ల కోసం మార్కెట్

భారతదేశంలో ఆన్ లైన్ వీడియో హోస్టింగ్ ప్లాట్ ఫారం (ఓ వి హెచ్ పీ) కోసం మార్కెట్.

విచారణ సమయంలో, ఆపిల్ నుండి ఎదుర్కొంటున్న పోటీ పరిమితుల గురించి గూగుల్ వాదించింది. గూగుల్ ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్ , ఆపిల్ ఐ ఓ ఎస్ తిఎకోసిస్టమ్ మధ్య పోటీ పరిధిని అర్థం చేసుకోవడానికి సంబంధించి, వ్యాపార నిర్ణయాల అంతర్లీన ప్రోత్సాహకాలను ప్రభావితం చేసే రెండు వ్యాపార నమూనాలలో తేడాలను సిసిఐ గుర్తించింది. ఆపిల్ వ్యాపారం ప్రాథమికంగా ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ డివైజ్ ఎకోసిస్టమ్ పై ఆధారపడి ఉంటుంది, ఇది అత్యాధునిక సాఫ్ట్ వేర్ కాంపోనెంట్ లతో హై ఎండ్ స్మార్ట్ డివైజ్ ల అమ్మకంపై దృష్టి పెడుతుంది. గూగుల్ వ్యాపారం దాని ప్లాట్ఫారమ్ లలో వినియోగదారులను పెంచే అంతిమ ఉద్దేశ్యంతో నడపబడిందని కనుగొనబడింది, తద్వారా వారు దాని ఆదాయ సంపాదన సేవతో ఇంటరాక్ట్ అవుతారు, అంటే, ఆన్లైన్ శోధన, ఇది గూగుల్ ద్వారా ఆన్లైన్ ప్రకటనల సేవల అమ్మకాలను నేరుగా ప్రభావితం చేస్తుంది.

ఇంకా, యాప్ స్టోర్లకు సంబంధించి, దీనికి డిమాండ్, మూడు వేర్వేరు వినియోగదారుల సెట్ల నుండి వచ్చిందని సిసిఐ గుర్తించింది, ఉదా; (ఏ) తమ స్మార్ట్ పరికరాలను వాణిజ్యపరంగా ఆచరణీయంగా ,మార్కెట్ చేయదగినవిగా చేయడం కోసం యాప్ స్టోర్ ని ఇన్ స్టాల్ చేయాలనుకునే స్మార్ట్ డివైస్ ఓ ఐ ఎం లు; (బి) తుది వినియోగదారుల వరకు తమ సేవలను అందించాలనుకునే యాప్ డెవలపర్లు;(సి) కంటెంట్ ని యాక్సెస్ చేసుకోవడానికి లేదా ఇతర సేవలను ఉపయోగించుకోవడానికి యాప్ స్టోర్ లను యాక్సెస్ చేసుకోవాలనుకునే అంతిమ వినియోగదారులు. ఈ మూడు డిమాండ్ అంశాల దృష్ట్యా ఆండ్రాయిడ్ ఓఎస్ కోసం గూగుల్ ప్లే స్టోర్ , ఆపిల్ యొక్క యాప్ సోర్ మధ్య ప్రతిక్షేపణను కమిషన్ పరిశీలించింది . గూగుల్ ప్లే స్టోర్ ఆపిల్ యాప్ స్టోర్ మధ్య ఎలాంటి ప్రతిక్షేపణ లేదని కనుగొంది.రెండు మొబైల్ పర్యావరణ వ్యవస్థలు అంటే, ఆండ్రాయిడ్ , ఆపిల్ మధ్య కొంత పోటీ ఉండవచ్చని సిసిఐ పేర్కొంది, అయితే, అది కూడా ఏ పరికరాన్ని కొనుగోలు చేయాలో నిర్ణయించే సమయంలో పరిమితంగా ఉంటుంది.ఆ దశలో కూడా, సిసిఐ ఒక తుది వినియోగదారుని మనస్సులో ప్రాథమిక , అత్యంత ముఖ్యమైన అంశం హార్డ్ వేర్ స్పెసిఫికేషన్, పరికరం ధర గా పరిగణనలోకి తీసుకుంది.

దాని అంచనా ఆధారంగా, సిసిఐ పైన పేర్కొన్న అన్ని సంబంధిత మార్కెట్లలో గూగుల్ ఆధిపత్యం చెలాయిస్తున్నట్టు కనుగొంది.

ఆండ్రాయిడ్ ఓ ఎస్ ను గూగుల్ ఆపరేట్ చేస్తుంది/నిర్వహిస్తుంది. అదేవిధంగా దాని ఇతర యాజమాన్య అప్లికేషన్ లు, ఓ ఇ ఎం లు, తమ స్మార్ట్ మొబైల్ పరికరాల్లో ఈ ఓ ఎస్ ను, గూగుల్ అప్లికేషన్ లను ఉపయోగిస్తాయి. తదనుగుణంగా, మొబైల్ అప్లికేషన్ డిస్ట్రిబ్యూషన్ అగ్రిమెంట్ (ఎం ఎ డి ఎ), యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ (ఏ ఎఫ్ ఏ), ఆండ్రాయిడ్ కంపాటబిలిటీ కమిట్ మెంట్ అగ్రిమెంట్ (ఏ సి సి), రెవిన్యూ షేరింగ్ అగ్రిమెంట్ (ఆర్ ఎస్ ఎ) మొదలైన వారి హక్కులు ,బాధ్యతలను నిర్వహించడానికి వారు బహుళ ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

అత్యంత ప్రముఖ సెర్చ్ ఎంట్రీ పాయింట్ లు అనగా., సెర్చ్ యాప్, విడ్జెట్ ,క్రోమ్ బ్రౌజర్ లు ఆండ్రాయిడ్ పరికరాల్లో ముందస్తుగా ఇన్ స్టాల్ చేయబడ్డాయని ఎం ఎ డి ఏ హామీ ఇచ్చింది, ఇది దాని పోటీదారుల కంటే గూగుల్ శోధన సేవలకు గణనీయమైన పోటీ స్థాయిని ఇచ్చింది. ఇంకా, ఆండ్రాయిడ్ పరికరాలలో దాని మరొక ఆదాయాన్ని ఆర్జించే యాప్ అంటే యూట్యూబ్‌కి సంబంధించి కూడా గూగుల్ దాని పోటీదారులపై గణనీయమైన పోటీని సాధించింది.ఈ సేవల పోటీదారులు మాడా ద్వారా గూగుల్ భద్రపరిచిన, పొందుపరచిన అదే స్థాయి మార్కెట్ ప్రాప్యతను ఎన్నడూ పొందలేరు. నెట్వర్క్ ప్రభావాలు, యథాతథ స్థితి ఉద్దేశం తో జతచేయబడతాయి, గూగుల్ పోటీదారులు సంబంధిత మార్కెట్లలో ప్రవేశించడానికి లేదా పనిచేయడానికి గణనీయమైన ప్రవేశ అడ్డంకులను సృష్టిస్తాయి.

ఆండ్రాయిడ్ ఫోర్క్ ల ఆధారంగా ఓ ఈ ఎం లు పరికరాలను అందించడాన్ని నిషేధించడం ద్వారా పోటీ శోధన సేవల కోసం డిస్ట్రిబ్యూషన్ ఛానల్స్ పూర్తిగా తొలగించబడతాయని ఏ ఎఫ్ ఏ/ఏ సి గ్యారెంటీ ఇచ్చింది. గూగుల్ నియంత్రణకు వెలుపల ఉండే ఫోర్క్ ల ఆధారంగా ఓ ఈ ఎం లు పరికరాలను అభివృద్ధి చేయడం మరియు/లేదా అందించడం చేయలేకపోతున్నాయని ఇది ధృవీకరించింది. ఈ పరిమితులు లేనప్పుడు, పోటీ శోధన సేవలు ఓ ఈ ఏం ల భాగస్వామ్యంతో తగినంత పంపిణీ ఛానల్స్ ను ఉపయోగించుకోవచ్చు, ఫోర్క్ ల ఆధారంగా పరికరాలను అందిస్తాయి.

అదేవిధంగా, ఆండ్రాయిడ్ ఫోర్క్ డెవలపర్లు కూడా తమ ఫోర్క్ ఓఎస్ లకు డిస్ట్రిబ్యూషన్ ఛానల్స్ ను కనుగొనలేకపోయారు, ఎందుకంటే దాదాపు అన్ని ఓ ఈ ఎం లు గూగుల్ తో ముడిపడి ఉన్నాయి.

అదే సమయంలో, ఆర్.ఎస్.ఎ లు గూగుల్ తన శోధన సేవల కోసం పోటీదారులను మార్తిగా మినహాయించడానికి ప్రత్యేకతను పొందడానికి సహాయం చేశాయి. ఈ ఒప్పందాల సమిష్టి ఫలితాలు మొబైల్ వినియోగదారుల శోధన ప్రశ్నలకు నిరంతర ప్రాప్యతకు హామీ ఇచ్చాయి, ఇది ప్రకటనల ఆదాయాన్ని రక్షించడంలో మాత్రమే కాకుండా, పోటీదారులను మినహాయించడానికి, సేవల నిరంతర మెరుగుదల ద్వారా నెట్వర్క్ ప్రభావాలను పొందడానికి కూడా సహాయపడింది. ఈ ఒప్పందాలతో, పోటీదారులు గూగుల్ తో సమర్థవంతంగా పోటీ పడటానికి ఎన్నడూ అవకాశం ఇవ్వలేదు . ఇంకా చివరికి ఈ ఒప్పందాలు వారి కోసం మార్కెట్ ను ముందుగానే కోల్పోవటానికి వినియోగదారులకు ఎంపికను తొలగించడానికి కారణమయ్యాయి.

మార్కెట్లు మెరిట్‌లపై పోటీ పడేందుకు అనుమతించాలని ,దాని ప్రవర్తన మెరిట్‌లపై ఈ పోటీని అడ్డుకోకూడదనే బాధ్యత ఆధిపత్య ఆటగాళ్లపై (ప్రస్తుత సందర్భంలో, గూగుల్) ఉందని సి సి ఐ అభిప్రాయపడింది.పైన చర్చించిన ఒప్పందాల కారణంగా, వినియోగదారులు మొబైల్ పరికరాలలో దాని శోధన సేవలను ఉపయోగించడం కొనసాగించడాన్ని గూగుల్ నిర్ధారిస్తుంది, ఇది గూగుల్ కోసం ప్రకటనల రాబడిని అంతరాయం లేకుండా వృద్ధి చేస్తుంది.

ఇంకా, ఇది ఇతరులను మినహాయించడానికి గూగుల్ తన సేవలను మరింత పెట్టుబడి పెట్టడానికి, మెరుగుపరచడానికి కూడా సహాయపడింది. ఆవిధంగా, ఎం ఎ డి ఎ, ఏ ఎఫ్ ఏ / ఏ సి సి ఆర్ ఎస్ ఎ ల ద్వారా వివిధ పరిమితులను విధించడంలో సాధారణ శోధన సేవల్లో దాని ఆధిపత్య స్థానాన్ని రక్షించడం , బలోపేతం చేయడం తద్వారా శోధన ప్రకటనల ద్వారా దాని ఆదాయాలు పెంచడం గూగుల్ అంతర్లీన లక్ష్యంసిసిఐ ఈ విధంగా తీర్మానించింది,ఎం ఎ డి ఎ కింద మొత్తం గూగుల్ మొబైల్ సూట్ (జి ఎం ఎస్) ప్రీ–ఇన్ స్టలేషన్ (దానిని అన్ ఇన్ స్టాల్ చేసే ఆప్షన్ లేకుండా) తప్పనిసరి. వాటి ప్రముఖ ప్లేస్ మెంట్ అనేది పరికర తయారీదారులపై న్యాయబద్ధం కాని షరతు ను విధించడం , తద్వారా చట్టం శ్రీ లోని సెక్షన్ 4(2)(ఏ)(తి) నిబంధనలను ఉల్లంఘించడం తో సమానం. ఈ బాధ్యతలు ఓ ఈ ఎం లపై గూగుల్ విధించిన అనుబంధ బాధ్యతల స్వభావాన్ని కలిగి ఉన్నాయని , ఆ విధంగా చట్టంలోని సెక్షన్ 4(2)(డి)కి విరుద్ధంగా ఉన్నట్లు కనుగొనబడింది.

చట్టంలోని సెక్షన్ 4(2)(సి)కి విరుద్ధంగా పోటీపడే శోధన యాప్‌ల కోసం మార్కెట్ యాక్సెస్‌ని తిరస్కరించిన ఫలితంగా ఆన్‌లైన్ సెర్చ్ మార్కెట్‌లో గూగుల్ తన ఆధిపత్య స్థానాన్ని శాశ్వతంగా కొనసాగించింది.

చట్టంలోని సెక్షన్ 4(2)(ఇ)కి విరుద్ధంగా ఆన్‌లైన్ సాధారణ శోధనలో దాని స్థానాన్ని కాపాడుకోవడానికి ఆండ్రాయిడ్ ఓఎస్ కోసం యాప్ స్టోర్ మార్కెట్‌లో గూగుల్ దాని ఆధిపత్య స్థానాన్ని ఉపయోగించుకుంది.

గూగుల్ క్రోమ్ యాప్ ద్వారా నాన్–ఓఎస్ స్పెసిఫిక్ వెబ్ బ్రౌజర్ మార్కెట్ లో తన స్థానాన్ని కాపాడుకోవడానికి ఆండ్రాయిడ్ ఓఎస్ కోసం యాప్ స్టోర్ మార్కెట్ లో గూగుల్ తన ఆధిపత్య స్థానాన్ని ఉపయోగించుకుంది. తద్వారా చట్టం లోని సెక్షన్ 4(2)(ఇ) నిబంధనలను ఉల్లంఘించింది.

యూట్యూబ్ ద్వారా వోవిహెచ్ పిల మార్కెట్లోకి ప్రవేశించడానికి , వోవిహెచ్ పిల మార్కెట్ లో తన స్థానాన్ని కాపాడుకోవడానికి ఆండ్రాయిడ్ ఓఎస్ కోసం యాప్ స్టోర్ మార్కెట్ లో గూగుల్ తన ఆధిపత్య స్థానాన్ని ఉపయోగించు కోవడం ద్వారా చట్టం లోని సెక్షన్ 4(2)(ఇ) నిబంధనలను ఉల్లంఘించింది.

ఉనీనీణశ్రీవ, పరికర తయారీదారులచే తయారు చేయబడిన/ పంపిణీ చేయబడిన/ మార్కెట్ చేయబడిన అన్ని ఆండ్రాయిడ్ పరికరాల కోసం ఏఎఫ్ ఎ/ ఏ సి సి పై సంతకం చేయడంపై షరతులతో కూడిన ఉనీనీణశ్రీవ యాజమాన్య యాప్‌లను (ముఖ్యంగా ఉనీనీణశ్రీవ ఖశ్రీజీఎ రాబినీతీవ) ముందుగా ఇన్‌స్టాలేషన్ చేయడం ద్వారా,

పరికరం తయారీదారుల ద్వారా తయారు చేయబడ్డ/పంపిణీ చేయబడ్డ/ మార్కెట్ చేయబడ్డ అన్ని ఆండ్రాయిడ్ పరికరాల కోసం ఏఎఫ్ ఎ/ ఏ సి సి పై సంతకం చేసిన తరువాత తన నిర్వహణ లోని ప్రొప్రైటరీ యాప్ ల (ముఖ్యంగా గూగుల్ ప్లే స్టోర్) ప్రీ ఇన్ స్టలేషన్ ను కండిషన్ చేయడం ద్వారా గూగుల్. ఈ చట్టంలోని సెక్షన్ 4(2)(బి)(2) (తితి) నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఆండ్రాయిడ్ ప్రత్యామ్నాయ వెర్షన్ లపై ఆపరేట్ చేసే పరికరాలను అభివృద్ధి చేయడానికి , విక్రయించడానికి పరికర తయారీదారుల సామర్థ్యాన్ని ప్రోత్సాహాన్ని తగ్గించింది, అంటే, ఆండ్రాయిడ్ ఫోర్క్ లు తద్వారా వినియోగదారుల ప్రయోజనానికి విరుద్ధం గా సాంకేతిక లేదా శాస్త్రీయ అభివృద్ధిని పరిమితం చేసింది.

దీని ప

చర్లలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22 (నేటినిజం ప్రతినిధి) :తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలోని చర్ల మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, మొగళ్లపల్లి, సి. కత్తగూడెం, సుబ్బంపేట, చర్ల, కేశవపురం, తేగడ, గొమ్ముగూడెం, చిన్న మిడిసిలేరు, సత్యనారాయణపురం, ఆర్. కొత్తగూడెం, కూదునూరు, దేవరపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబసభ్యులను పరామర్శించారు.

వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు బాధితులను, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి, ఓదార్చారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థికసాయాలను అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటితో పాటు కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

మునుగోడు గెలుపుకై న్యాయవాదుల ప్రచారం

ఖమ్మం, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): టిఆర్ఎస్ లీగల్ సెల్ ఖమ్మం న్యాయవాదుల ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ పలివెల గ్రామంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలైన ఆసరా పింఛన్లు, రైతుబంధు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, తదితర పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ ప్రతి గడపగడపకు తిరుగుతూ న్యాయవాదులు విస్తృత ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వివిధ కులవృత్తుల వాళ్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ న్యాయవాదులు సీనియర్ బిచ్చాల తిరుమలరావు, మల్లెబోయిన వలరాజు, మర్రి ప్రకాష్, పిడుతల రామ్మూర్తి, చేకూరి ముక్తేశ్వరరావు, సింగం జనార్ధన్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం..

తిరుపతి, అక్టోబర్ 22: శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణ మండపంలోకి వేంచేపు చేశారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ చేయనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500/ చెల్లించి ఒకరోజు పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రమాల, ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీ-టీ-డీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద.. 10 గేట్లు ఎత్తివేత..

అమరావతి: అక్టోబర్ 22:రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరింది. అప్రమత్తమైన ప్రాజెక్ట్ అధికారులు 10 గేట్లు- 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ప్రాజెక్టుకు 2,64,546 క్యూసెక్కుల వరద వస్తున్నది. విద్యుదుత్పత్తి, స్పిల్‌వే ద్వారా 3,45,205 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తున్నది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం 884.70 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటినిల్వ 215.80 టీ-ఎంసీలు కాగా, ఇప్పుడు 213.88 టీ-ఎంసీల నీరు నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్టు- జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్, అక్టోబర్ 22: నేటినిజం ప్రతినిధి):తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పోచారం చెరువులో 6 లక్షల 28 వేల రొయ్యలు ,12 లక్షల 48 వేల చేప పిల్లలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అధికారులతో కలిసి వదిలారు. మత్స్య కారుల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసి వర్షపు నీటిని ఒడిసి పట్టడం, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులను నింపడం ద్వారా మత్స్య సంపదను పెంచి చరిత్రను తిరగ రాశారని అన్నారు. జిల్లాలో ఘనపూర్, కొంటూర్, హల్దీ వాగు వంటి చెరువులతో పాటు చెక్ డ్యామ్ లు ఉన్న దగ్గర 5 కోట్ల 4 లక్షల చేప పిల్లలను పెంచుతున్నారని ఆమె వెల్లడించారు.

10 లక్షల మంది సిబ్బందిని నియమించడానికి ఉద్దేశించిన రోజ్ గార్ మేళా

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:పది లక్ష ల మంది సిబ్బంది ని నియమించేందుకు ఉద్దేశించిన కార్యక్రమం అయినటువంటి "రోజ్ గార్ మేళా"ను ప్రధాన మంత్రి అక్టోబరు 22 తేదీ న ఉదయం 11 గంటల కు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా కొత్త గా చేర్చుకొనే 75,000 మంది కి పైగా వ్యక్తుల కు నియామక లేఖల ను అందించడం జరుగుతుంది. ఈ సందర్భం లో నియామకం జరిగిన ఈ వ్యక్తులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించనున్నారు.

యువతీ యువకుల కు ఉద్యోగ అవకాశాల ను కల్పించడం తో పాటు గా పౌరుల సంక్షేమాని కి పూచీ పడాలి అనే విషయం లో ప్రధాన మంత్రి యొక్క నిరంతర నిబద్ధత ను నెరవేర్చే దిశ లో ఇది ఒక మహత్తరమయిన ముందడుగు కానున్నది. ప్రధాన మంత్రి ఆదేశాల కు అనుగుణం గా, మంజూరైన ఉద్యోగాల కు ప్రతి గా ఇప్పటికే ఉన్న ఖాళీల ను ఉద్యమం తరహా లో నింపే దిశ లో అన్ని మంత్రిత్వ శాఖ లు మరియు విభాగాలు శ్రమిస్తున్నాయి.

దేశం నలుమూల ల నుండి ఎంపికైన నూతన నియమితులు భారత ప్రభుత్వం లో 38 మంత్రిత్వ శాఖల లో/విభాగాల లో చేరనున్నారు. వీరు ప్రభుత్వం లో వివిధ స్థాయిల లో చేరుతారు. ఆ స్థాయి లు ఏవేవి అంటే అవి గ్రూప్-ఎ, గ్రూప్-బి (గజిటెడ్), గ్రూప్ -బి (నాన్-గజిటెడ్) మరియు గ్రూప్-సి అనేవే. నియామకాలు జరుపుతున్న ఉద్యోగాల లో కేంద్ర సాయుధ దళ సిబ్బంది, సబ్ ఇన్ స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్ డిసి, స్టెనో, పిఎ, ఇన్ కమ్ టాక్స్ ఇన్ స్పెక్టర్ లు, ఎంటిఎస్, తదితరాలు భాగం గా ఉన్నాయి.

ఈ నియామకాల ను మంత్రిత్వ శాఖ లు మరియు విభాగాలు అయితే తమంతట తాము గాని, లేదా యుపిఎస్ సి, ఎస్ఎస్ సి , రైల్ వే రిక్రూట్ మెంట్ బోర్డు వంటి నియామక సంస్థ ల ద్వారా గాని మిశన్ మోడ్ లో చేపట్టడం జరుగుతున్నది. త్వరిత గతిన భర్తీ కై ఎంపిక ప్రక్రియల ను సులభతరం చేయడం తో పాటు గా ఈ ప్రక్రియ లో సాంకేతిక విజ్ఞాన సహాయాన్ని కూడా తీసుకోవడం జరిగింది.

గుజరాత్‌లోని కేవడియాలోగల ఏక్తానగర్‌లో ఐక్యతా ప్రతిమ వద్ద 'మిషన్ లైఫ్'ను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గౌరవనీయ ఆంటోనియో గుటెరెజ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం గుజరాత్‌లోని కేవడియాలోగల ఏక్తానగర్లో ఐక్యతా ప్రతిమ వద్ద 'మిషన్ లైఫ్'ను ఆయన ప్రారంభించారు. అటుపైన వారిద్దరూ ఐక్యతా ప్రతిమవద్ద సర్దార్ పటేల్‌కు పుష్పాంజలితో నివాళి అర్పించారు. 'మిషన్ లైఫ్' ప్రారంభంపై ఐక్యరాజ్య సమితి పరిధిలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 11 దేశాల అధినేతలు అభినందన వీడియో సందేశాలు ఈ సందర్భంగా ప్రసారం చేయబడ్డాయి.

ఈ కార్యక్రమాల తర్వాత ప్రధానమంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ- ఐరాస ప్రధాన కార్యదర్శికి భారత్ రెండో ఇల్లు వంటిదని, యువకుడుగా ఉన్నపుడు ఆయన పలుమార్లు మన దేశాన్ని సందర్శించారని గుర్తుచేశారు. గౌరవనీయ గుటెరెజ్ పూర్వికులకు గోవా రాష్ట్రంతో సంబంధాలు ఉండటమే ఇందుకు కారణమని ప్రధాని వివరించారు. ఆయన వీలు కల్పించుకుని భారత పర్యటనకు రావడంపై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గుజరాత్‌కు ఆయనను స్వాగతించడం కుటుంబ సభ్యుడిని ఆహ్వానించినట్లేనని వ్యాఖ్యానించారు.

మిషన్ లైఫ్ కార్యక్రమం చేపట్టడంలో భారతదేశానికి పూర్తి మద్దతు లభించడంపై ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ విశిష్ట కార్యక్రమంపై అభినందన సందేశాలు పంపిన అన్ని దేశాల అధినేతలకూ ధన్యవాదాలు తెలిపారు. శీతోష్ణస్థితి మార్పులపై పోరాటంలో ఐక్యతకుగల ప్రాముఖ్యాన్ని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. భారతదేశం గర్వించ దగ్గ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ బృహత్తర ఐక్యతా ప్రతిమ సమక్షంలో 'మిషన్ లైఫ్'కు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. "ఈ కార్యక్రమం కింద నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ విగ్రహం ఎంతో స్ఫూర్తినిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

అలాగే "ప్రమాణాలు అసాధారణమైనపుడు రికార్డులు కూడా భారీగానే ఉంటాయి'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి గుజరాత్‌లో శ్రీకారం చుట్టడంలోని ప్రాముఖ్యాన్ని ప్రధానమంత్రి వివరిస్తూ- దేశంలో పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ పరిరక్షణ దిశగా చర్యలు చేపట్టిన తొలి రాష్ట్రం కావడమేనని వెల్లడించారు. కాలువలపై సౌర ఫలకాల ఏర్పాటులో లేదా కరువు పీడిత ప్రాంతాల కోసం జల సంరక్షణ ప్రాజెక్టులు ప్రారంభించడంలో గుజరాత్ సదా అగ్రగామిగా, కొత్త ఒరవడి సృష్టిస్తూ ముందడుగు వేసిందని చెప్పారు.

శీతోష్ణస్థితి మార్పు కేవలం విధానాలకు సంబంధించినది కాబట్టి ఇంతటి కీలకాంశం గురించి మేధోమథనం బాధ్యతను ప్రభుత్వాలకు లేదా అంతర్జాతీయ సంస్థలకు వదిలివేయాలన్న ఆలోచన ధోరణిని ప్రధానమంత్రి ఎత్తిచూపారు. అయితే, కొన్ని దశాబ్దాలుగా అనూహ్య విపత్తులు సంభవించిన నేపథ్యంలో ప్రజలకు తమ పరిసరాలలో శీతోష్ణస్థితి మార్పు ప్రభావాలు అనుభవంలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. దీన్నిబట్టి శీతోష్ణస్థితి మార్పు విధాన రూపకల్పనకు అతీతమనే దృక్పథం ఏర్పడిందని చెప్పారు. అందువల్ల పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజంగా ఎవరికివారు తమవంతు పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ప్రపంచ ప్రజానీకం గుర్తించిందని తెలిపారు.

పర్యావరణం కోసం జీవనశైలి' అన్నదే 'మిషన్ లైఫ్' తారకమంత్రమని ప్రధాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒనగూడే ప్రయోజనాలను వివరిస్తూ- ఇది ఈ భూగోళం రక్షణ కోసం ప్రజాశక్తిని అనుసంధానిస్తుందని, దాన్ని మెరుగైన మార్గంలో వినియోగించుకోవడంపై వారికి అవగాహన కల్పిస్తుందని ప్రధాని అన్నారు. శీతోష్ణస్థితి మార్పుపై 'మిషన్ లైఫ్'ది ప్రజాస్వామ్యయుత పోరాటమని, ఇందులో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి తగిన రీతిలో తమదైన పాత్రను పోషించవచ్చునని ఆయన నొక్కిచెప్పారు. "దైనందిన జీవనంలో పర్యావరణ పరిరక్షణకు మనం చేయగలిగినదంతా చేసేవిధంగా 'మిషన్ లైఫ్' స్ఫూర్తినిస్తుంది. జీవనశైలిలో మార్పు ద్వారా కూడా పర్యావరణ పరిరక్షణ సాధ్యమేనని ఈ కార్యక్రమం విశ్వసిస్తుంది" అని ప్రధాని వివరించారు. కరెంటు బిల్లులు తగ్గించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా భారత్‌లో ఎల్ఈడీ బల్బులు వాడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదాహరించారు. ''ఇది భారీ పొదుపుతోపాటు పర్యావరణ ప్రయోజనాలకు దోహదం చేసింది.. అంతేకాకుండా ఇదొక శాశ్వత పునరావృత ప్రయోజనకారి" అని ఆయన పేర్కొన్నారు.

మహాత్మగాంధీకి జన్మనిచ్చిన నేలగా గుజరాత్‌కుగల ప్రాముఖ్యాన్ని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ''పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రకృతితో సహజీవనం ప్రాముఖ్యాన్ని ఏనాడో అర్థం చేసుకున్న దార్శనికులలో ఆయన ఒకరు. అందుకే ప్రకృతిపట్ల మానవాళికి ధర్మకర్తృత్వ భావన ఉండాలని ప్రబోధించారు. దీనికి అనుగుణంగానే 'మిషన్ లైఫ్' మనందర్నీ పర్యావరణానికి ధర్మకర్తలుగా మారుస్తుంది. ధర్మకర్త అంటే- వనరుల విచక్షణరహిత వాడకాన్ని అనుమతించని వ్యక్తి. అతడు ప్రకృతికి పోషకుడుగా ఉంటాడు తప్ప దోపిడీదారు కాబోడు.'' అని నొక్కిచెబుతూ ప్రధానమంత్రి తన ఉపన్యాసం ముగించారు.

మిశన్ లైఫ్ అనేది మూడు పి ల (ఖ3) నమూనా యొక్క భావన కు ప్రోత్సాహాన్ని ఇస్తుందని, ఆ మూడు పి లు ఏవేవి అంటే అవి ప్రో, ప్లానెట్, మరియు పీపల్ అనేవేనని ప్రధాన మంత్రి వివరించారు. మిశన్ లైఫ్ అనేది భూలోకం లో ప్రజల ను ధరిత్రి కి అనుకూలంగా ఉండేటట్లుగాను, మరియు వారిని వారి యొక్క ఆలోచనల పరంగానూ ఏకం చేస్తుంది అని ఆయన అన్నారు. ఇది భూగ్రహం యొక్క జీవన శైలి, భూ గ్రహం మనుగడ కోసం జీవన శైలి, మరియు భూ గ్రహం ద్వారా జీవన శైలి అనే మౌలిక సిద్ధాంతాల పై ఆధారపడి పనిచేస్తుంది అని ఆయన చెప్పారు. గతం యొక్క పొరపాటు ల నుండి నేర్చుకోవడం ద్వారా మాత్రమే భవిష్యత్తు కు దారి ఏర్పడుతుంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం వేల కొద్ది సంవత్సరాలు గా ప్రకృతి ని ఆరాధించేటటువంటి ఒక సంప్రదాయాన్ని పాటిస్తూ వచ్చింది అని ఆయన గుర్తు చేశారు. వేదాలు ప్రకృతి యొక్క పంచ మూలకాలు అయినటువంటి నింగి, నేల, నీరు, నిప్పు, గాలి యొక్క ప్రాముఖ్యత లు ఖచ్చితం గా ప్రస్తావిస్తున్నాయి అని ఆయన అన్నారు. అధర్వ వేదాన్ని ప్రధాన మంత్రి ఉదహరిస్తూ "మాతా భుమియ:, పుత్రోహం పృథ్వియ:' అని పలికారు. ఈ మాటల కు పృథ్వి మన మాత. మనం అందరం ఆమె యొక్క సంతానం అని ఆయన పేర్కొన్నారు.

తగ్గించడం, తిరిగి ఉపయోగించడం, మరియు పునరుద్ధరించడం (రెడ్యూస్, రీయూస్ అండ్ రీసైకిల్) అనే భావన గురించి మరియు వర్తులాకార ఆర్థిక వ్యవస్థ ను గురించి ప్రధాన మంత్రి చెబుతూ, ఇది వేళ సంవత్సరాలు గా భారతీ యుల యొక్క జీవన శైలి లో ఒక భాగం అయింది అని పేర్కొన్నారు. ప్రపంచం లోని ఇతర ప్రాంతాల ను గురించి ఆయన మాట్లాడుతూ, ఆ తరహా అభ్యాసాలు వాడుక లో ఉన్నాయని, మనలను ప్రకృతి తో సద్భావన యుక్తంగా మెలిగేటట్లు ప్రేరణ ను అందిస్తున్నాయని పేర్కొన్నారు. మిశన్ లైఫ్ ప్రకృతి యొక్క సంరక్షణ కు సంబంధించినటువంటి ప్రతి ఒక్క జీవన శైలి ని ఆవరించి ఉంటుందని, మరి ఈ తరహా జీవన శైలి ని మన పూర్వికులు అవలంబిం చారని, దీనిని వర్తమానం లో మన జీవన శైలి లో ఒక భాగంగా చేర్చుకో వచ్చునని ఆయన వివరించారు.

జల, వాయు పరివర్తన తాలూకు భూతాని కి ఎదురొడ్డి పోరాడేందుకు భారతదేశం కంకణం కట్టుకున్నది.

తలసరి కర్బన పాదముద్ర పరం గా ప్రపంచ సగటు ప్రతి ఒక్క సంవత్సరాని కి 4 టన్నులుగా ఉండగా, దానితో పోలిస్తే భారతదేశం లో తలసరి కర్బన పాదముద్ర దాదాపు 1.3 టన్నులు గా మాత్రమే ఉంది అని ప్రధాన మంత్రి తెలిపారు. ఇది ఇలా ఉన్నప్పటికి కూడాను, జల వాయు పరివర్తన వంటి ప్రపంచ వ్యాప్త సమస్యల కు పరిష్కారాన్ని వెదకడం కోసం భారతదేశం అగ్రగామి గా ఉంటూ కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. ఉజ్జ్వల యోజన, ప్రతి జిల్లా లో 75 'అమృత సరోవరాలు', మరియు చెత్త నుండి సంపద ను సృష్టించడానికి ఇది వరకు ఎన్నడూ లేనంత గా శ్రద్ధ తీసుకోవడం వంటి కార్యక్రమాల ను గురించి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచం లో నవీకరణ యోగ్య శక్తి పరం గా నాలుగో అతి పెద్ద సామర్థ్యాన్ని సంపాదించుకొందని ఆయన అన్నారు. ఇవాళ మేం పవన శక్తి లో నాలుగో స్థానం లో ఉన్నాం. మరి అలాగే సౌర శక్తి లో అయిదో స్థానం లో ఉన్నాం. భారతదేశం యొక్క నవీకరణ యోగ్య శక్తి సామర్థ్యం గడచిన 7-8 సంవత్సరాల లో దాదాపు గా 290 శాతం మేరకు వృద్ధి చెందింది. మేం శిలాజ జనితేతర ఇంధన వనరుల నుండి విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని 40 శాతం మేరకు సాధించుకోవాలన్న లక్ష్యాన్ని కూడా గడువు కంటే 9 సంవత్సరాలు ముందుగానే అందుకొన్నాం. పెట్రోలు లో 10 శాతం ఇథేనాల్ ను కలపాలి అనేటటువంటి లక్ష్యాన్ని కూడా మేం సాధించాం.. అదీ గడువు కంటే 5 నెలలు ముందుగానే సుమా.. అని ఆయన అన్నారు. నాశ్ నల్ హైడ్రోజన్ మిశన్ ద్వారా భారతదేశం పర్యావరణ మైత్రీపూర్వక శక్తి వనరు దిశ లో ముందుకు సాగింది అని ఆయన అన్నారు. ఇది భారతదేశం తో పాటు ప్రపంచం లోని అనేక దేశాలు 'నెట్ జీరో' లక్ష్యాన్ని సాధించడం లో సహాయకారి కాగలదు అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. పురోగతి మరియు ప్రకృతి.. ఈ రెండు ఏ విధం గా చెట్టపట్టాల్ వేసుకొంటాయో అనే దానికి భారతదేశం ఒక ప్రముఖమైన ఉదాహరణ గా మారింది. ప్రస్తుతం భారతదేశం ప్రపంచం లో ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా సైతం నిలచింది, అదీ కాక మా అటవీ ప్రాంత పరిధి కూడా విస్తరిస్తున్నది. అలాగే వన్య ప్రాణి సంతతి యొక్క సంఖ్య కూడా అధికం అవుతోంది అని ఆయన అన్నారు.

'ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒక గ్రిడ్' అనేటటువంటి ప్రపంచ వ్యాప్త ప్రచారోద్యమాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావిస్తూ, భారతదేశం ఆ తరహా లక్ష్యాల వైపునకు పురోగమించడం లో తన సంకల్పాన్ని బలపరచుకొంటూనే ప్రపంచం తో తన భాగస్వామ్యాన్ని మరింత ఎక్కువ గా పెంచుకోవాలని ప్రస్తుతం కోరుకొంటున్నది అని పేర్కొన్నారు. కొయెలిశన్ ఫార్ డిజాస్టర్ రిజిలియంట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయడం లో నాయకత్వం వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల భారతదేశం తన ఆలోచనల ను ప్రపంచాని కి చేరవేసింది. ఈ పరంపర లో తదుపరి అడుగు ఏది అంటే గనక అది మిశన్ లైఫ్ యే అని ప్రధాన మంత్రి వివరించారు.

భారతదేశం మరియు ఐక్య రాజ్య సమితి (ఐ.రా.స.) కలసి పనిచేసి నప్పుడల్లా ప్రపంచాన్ని ఒక ఉత్తమమైన ప్రదేశం గా తీర్చి దిద్దేందుకు కొత్త కొత్త దారులు కనిపించాయి అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం అంతర్జాతీయ యోగ దినాన్ని జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన ను ఐ.రా.స. సమర్థించింది. ప్రస్తుతం ఇది లక్షల కొద్ది ప్రజల కు ఒక ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపడం కోసం ప్రేరణ ను ఇస్తోంది అని ఆయన అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని గురించి ఉదాహరిస్తూ, దీనికి ఐ.రా.స. పక్షాన బలమైన మద్దతు లభించిందన్నారు. భారతదేశం తన వద్ద ఉన్నటువంటి సాంప్రదాయికమైన, పర్యావరణాని కి అనుకూలమైన, ముతక తృణ ధాన్యాల ద్వారా ప్రపంచం తో జతపడాలి అని కోరుకొందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని గురించి ప్రపంచ అంతటా చర్చ జరుగనుంది అని ఆయన పేర్కొన్నారు. దీనిని "దీనిని ప్రపంచం లోని మూలమూల కు, ప్రతి ఒక్క దేశాని కి తీసుకుపోవడంలో మిశన్ లైఫ్ సఫలం అవుతుంది" అని ఆయన చెప్పారు. "మనం 'ప్రకృతి రక్షతి రక్షిత:' అనే మంత్రాన్ని గుర్తు పెట్టుకొని తీరాలి. 'ప్రకృతి రక్షతి రక్షిత:' అంటే ఈ మాటల కు.. ఎవరైతే ప్రకృతి ని కాపాడుతారో, వారిని ప్రకృతి కాపాడుతుంది.. అని భావం. మనం 'మిశన్ లైఫ్' ని అనుసరించడం ద్వారా ఒక ఉత్తమ ప్రపంచాన్ని నిర్మించగలుగుతాం అని నేను నమ్ముతున్నాను అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఐక్య రాజ్య సమితి సెక్రట్రి జెనరల్ శ్రీ ఎంటోనియొ గుటెరెస్ మాట్లాడుతూ, మన భూ గ్రహాని కి ఈ అపాయకరమైన కాలం లో అందరి చేయూత మనకు అవసరం అన్నారు. లైఫ్ స్టైల్ ఫార్ ఎన్ వైరన్ మెంట్- ఎల్ఐఎఫ్ఇ కార్యక్రమాన్ని అనివార్యమైన మరియు ఆశాజనకమైన నిజాల ను గురించి నొక్కి చెప్పడం కోసం రూపొందించడం జరిగింది. మనం అందరం.. వ్యక్తులు, మరియు సముదాయాలు.. మన భూ గ్రహాన్ని మరియు మన సామూహిక భవితవ్యాల ను కాపాడుకొనేందుకు తోడ్పడేటటువంటి ఒక పరిష్కారం లో భాగస్థులం కాగలం, అంతేకాదు అలా మనం భాగస్థులం అయి తీరవలసిందే. జలవాయు పరివర్తన, జీవ వైవిధ్యం పరమైన నష్టం మరియు కాలుష్యం.. ఈ మూడు భూగ్రహ సంబంధి అత్యయిక స్థితి కి అంతిమం గా అతి వినియోగమే మూల కారణం అని చెప్పాలి. మనం మన జీవన శైలి ని సమర్థించుకోవడం కోసం 1.6 వంతు ల భూమి కి సమానమైన వినియోగాని కి పాల్పడుతున్నాం. ఈ విధమైన మితిమీరిన ధోరణి కి మహా అసమానత అనేది తోడవుతున్నది అని ఆయన అన్నారు. లైఫ్ ఉద్యమం తాలూకు కార్యక్రమాలు ప్రపంచం అంతటా విస్తరిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పర్యావరణ పరం గా చక్కని విధానాలను అవలంబించాలి అని భారతదేశం కంకణం కట్టుకోవడం తో పాటు గా నవీకరణ యోగ్య శక్తి లో పెట్టుబడి ని గణనీయం గా పెంచాలని ప్రతిన బూనడం, ఇంటర్ నేశనల్ సోలర్ అలయన్స్ కు సారథ్యాన్ని వహించడం అనే అంశాలు నాకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయి. మనం మళ్ళీ మళ్లీ ఉపయోగించుకొనే అంశాల తాలూకు ఒక విప్లవాన్ని తీసుకు రావలసిన అవసరం ఉన్నది. మరి ఈ కార్యాచరణ ప్రణాళిక ను ముందుకు తీసుకుపోవడం లో భారతదేశం తో కలసి పనిచేయాలి అని నేను ఆశపడుతున్నాను అని ఆయన అన్నారు. ఈజిప్టు లో త్వరలో జరుగబోయే సిఒపి-27 కార్యక్రమాన్ని గురించి సెక్రట్రి జెనరల్ ప్రస్తావించి, ఆ సమావేశం పేరిస్ ఒప్పందం తాలూకు అన్ని ముఖ్యాంశాల పైన విశ్వాసాన్ని వ్యక్తం చేయడం తో పాటు గా కార్యాచరణ ను ముమ్మరం చేసేందుకు ఒక ముఖ్యమైన రాజకీయ అవకాశాన్ని ప్రసాదిస్తుంది అని పేర్కొన్నారు. జల వాయు అంశాల పరం గా తీవ్ర ప్రభావాలకు లోనయ్యే స్థితి లో ఉండడంతో పాటు చాలా పెద్దదైనటువంటి ఆర్థిక వ్యవస్థ ను కలిగివున్న భారతదేశం ఒక కీలకమైన వారిధి వంటి భూమిక ను నిర్వహించగలుగుతుంది అని ఆయన అన్నారు.''ఈ ప్రపంచం లో ప్రతి ఒక్కరి అవసరాల కు సరిపడ వనరులు ఉన్నాయి గాని ప్రతి ఒక్కరి పేరాశ కు సరిపడ వనరులు మాత్రం లేవు" అని మహాత్మ గాంధీ చెప్పిన మాటల ను శ్రీ గుటెరెస్ గుర్తు కు తీసుకు వచ్చారు. అంతేకాకుండా పృథ్వి లోని వనరుల ను మనం వివేకం తో మరియు గౌరవం తో ఉపయోగించుకోవలసిందే అని కూడా ఆయన అన్నారు. ఖర్చు పెట్టే అలవాటుల ను మరియు జీవన శైలుల ను మార్చుకొంటే గనక మనం భూమి యొక్క వనరుల ను చక్క గా అందుకోగలుగుతామని, మరి మనకు అవసరమైనంత వరకే తీసుకొందాం అంటూ ఐరాస సెక్రట్రి జెనరల్ ప్రతిజ్ఞ చేశారు. భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతల ను స్వీకరిస్తున్న సందర్భం లో, భారతదేశం తన చరిత్ర, తన సంస్కృతి మరియు తన సంప్రదాయాల కు అనుగుణం గా, సుస్థిరత్వం తాలూకు ఒక నవ శకాన్ని తీసుకు వస్తుందనే విశ్వాసాన్ని భారతదేశం పై ఉంచవలసిందంటూ ప్రతి ఒక్కరి కి ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వచ్

రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. దీపావళి పురస్కరించుకొని ఆ రూట్లలో ప్రత్యేక రైళ్లు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:దీపావళి పండుగకు ఊరెళ్లేందుకు ప్రయాణికులు సిద్ధమవుతున్న తరుణంలో రైల్వేశాఖ సైతం ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రయాణికులు రద్దీ ఉండే రూట్లలో రైళ్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బెంగళూరు-కలబురిగి మధ్య రెండు అఫ్ అండ్ డౌన ట్రిప్పుల ప్రత్యేక రైలును నడపనున్నట్లు- రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. బెంగళూరు-కలబురిగి ప్రత్యేక రైలును (నెం. 06557)ఈ నెల 22, 29 తేదీల్లో నడపనున్నట్లు- తెలియజేశారు. ఈ రైలు పేర్కొన్న తేదీల్లో బెంగళూరులో ఉదయం 11-30 గంటలకు బయలుదేరి రాత్రి 10 గంటలకు కలబురిగి చేరుకుంటు-ందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు ఈనెల 22, 29 తేదీల్లో రాత్రి 11 గంటలకు కలబురిగిలో బయలుదేరి మరసటి రోజు ఉదయం 11 గంటలకు బెంగళూరుకు చేరుతుందన్నారు. ఈ రైలు బెంగళూరు కంటోన్మెంటు-, యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుం తకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, వాడి స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. యశ్వంతపూర్-బీదర్ మధ్య కూడా ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. యశ్వంతపూర్-బీదర్ మధ్య సింగిల్ ట్రిప్ ఆఫ్ అండ్ డౌన ప్రత్యేక రైలును వేసినట్లు- రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్-బీదర్ ప్రత్యేక రైలు (నెం. 06597) 22వ తేదీ (శనివారం) సాయంత్రం 5-20 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రాత్రి 10-45 గంటలకు గుంతకల్లుకు వచ్చి మరుసటిరోజు ఉదయం 7 గంటకు బీదర్‌కు చేరుకుంటు-ందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు (నెం. 06598) 23వ తేదీ ఆదివారం రాత్రి బీదర్‌లో 7-50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 3-55 గంటలకు గుంతకల్లుకు వచ్చి, పదిన్నరకు యశ్వంతపూర్‌కు చేరుకుంటు-ందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, వాడి, కలబురిగి స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

యాదవులు, కుర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.. మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 22:యాదవులు, కుర్మలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద ఈనెల 26వ తేదీన మన్నెగూడలోని ఃఓఖీ సార్థ కన్వెన్షన్ లో జరిగే యాదవ కుర్మల ఆత్మీయ సమ్మేళనం బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ? జనాభా పరంగా యాదవ కుర్మలు పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంకు ముందు యాదవ, కుర్మలను కేవలం ఓటు బ్యాంకు లాగానే చూశారని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ యాదవులకు రాజకీయంగా పెద్దపీట వేశారని తెలిపారు. అదేవిధంగా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 11 వేల కోట్ల వ్యయంతో సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల యూనిట్ ల లబ్ధిదారుల ఖాతాల్లోకి పైలెట్ ప్రాజెక్ట్ గా నగదు బదిలీని చేపడితే ఃఏఖ నేతలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి నిలిపి వేయించారని ఆరోపించారు. దీంతో యాదవ, కుర్మల వ్యతిరేకి ఃఏఖ అని రుజువైందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఃఏఖ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. యాదవులు, కుర్మల ఐక్యతను చాటి చెప్పేందుకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, కార్పొరేటర్ రసాల వెంకటేష్, యాదవ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, నల్లగొండ జిల్లా ఆఅటో చైర్మన్ వట్టెపు జానయ్య, నాయకులు పెద్ద బోయిన శ్రీనివాస్, సోమన బోయిన సుధాకర్, కదారి అంజయ్య, ఐలేష్ యాదవ్, రాజారాం, శ్రీహరి, గోసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

సత్వర న్యాయ సేవలందించేందుకు కోర్టుల్లో మౌలిక వసతులు : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 22: తెలంగాణలో సామాన్యులకు సత్వర న్యాయ సేవలందించేందుకు గాను కోర్టులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన భవనంతో పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సమాజంలో నేరాల స్వరూపం, స్వభావం మారుతున్నందున దానికి అనుగుణంగా న్యాయవాదులు తమ వృత్తిలో నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు.

గతంలో సామాన్యులు నేరాలు చేసే వారని, ప్రస్తుతం చదువుకున్నవారు నేరాల్లో ఉంటున్నారని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన నాటినుంచి వివాదాలు, నేరాలు వాటి రూపు మార్చుకున్నాయని అన్నారు. కోర్టులకు మౌలిక సౌకర్యాలు కోసం ఎన్ని నిధులైన అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు.

జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ ఇదే కోర్టులో కెరీర్ ప్రారంభించి హై కోర్టు జడ్జి స్థాయికి ఎదిగానని అన్నారు. న్యాయవాదులు ఎప్పటికప్పుడు స్కిల్స్ పెంచుకోవాలని, సీనియర్స్ వద్ద నేర్చుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయవ్యవస్థ మీద ఉన్న విశ్వాసం పెంపొందించాలని తెలిపారు. వనపర్తికి మరో రెండు కోర్టులు రానున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం కోర్టుల సముదాయానికి 20ఎకరాలు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి సాంబశివ నాయుడు, న్యాయవాదులు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం 2.0' కింద వివిధ కార్యక్రమాలు చేపట్టిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:ఈ ఏడాది అక్టోబరు 2 నుంచి 31వ తేదీ వరకు 'ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం 2.0'ని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, కార్యక్రమాన్ని పర్యవేక్షించడం ఉ అమలు చేసేందుకు మంత్రిత్వ శాఖ/ విభాగాల కార్యాలయాలతో పాటు క్షేత్రాలు/ఔట్‌స్టేషన్ కార్యాలయాలపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.

వ్యర్థాలను తొలగించిన తర్వాత ఆయా ప్రాంతాలను వాహనాలు నిలపడానికి, సిబ్బంది కూర్చోవడానికి, గోదాములుగా, తోటలుగా, విశాలమైన మార్గాలుగా వినియోగిస్తున్నారు.

సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌కు (సీసీఎల్) చెందిన రెండు ప్రాంతాలను (బీడకే, కథారా ప్రాంతాలు) 13.10.2022న డీడీ న్యూస్ చిత్రీకరించింది. రాంచీలోని సీసీఎల్ ప్రధాన కార్యాలయాన్ని 14.10.2022న చిత్రీకరించింది.

"స్వచ్ఛ భారత్ అభియాన్" కింద 'ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం 2.0' చేపట్టారు. ఈ వేడుకల్లో భాగంగా, బీడకే ప్రాంతంలో ఉన్న అతిథి గృహ ప్రాంతంలోని వ్యర్థాలు, వస్తువులు, టైర్లు, పైపులు, అట్టపెట్టెలు వంటివాటిని తీసేసి అక్కడ ఒక పూదోటను సీసీఎల్ బృందం నిర్మించింది. వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగుగా ఈ ప్రత్యక చొరవ ప్రశంసలు పొందింది.

బొగ్గు కార్యాలయాల వద్ద ప్రతిపాదిత పర్యావరణ పార్కులు, ఇతర ఉద్యానవనాలను నిర్మించడానికి ఈ కార్యక్రమం ఒక నమూనా. గనుల సుస్థిర అభివృద్ధికి దోహదపడే ప్రయత్నంగా దీనిని పరిగణిస్తారు. వివిధ దశల్లో వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన 3ఆర్ (రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్) ఆలోచనకు ఉత్తమ ఉదాహరణల్లో ఇది ఒకటి. "స్వచ్ఛ్ భారత్ అభియాన్" కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ చేపట్టిన అత్యుత్తమ అభ్యాసాల్లో ఒకటిగా ఇది నిలిచింది.

కేంద్రం నిరంతర పర్యవేక్షణ , విధాన నిర్ణయాల ఫలితంగా దేశంలో పప్పుధాన్యాలు, ఉల్లి ధరలలో స్థిరత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:భారత ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణ విధాన నిర్ణయాలు పప్పుధాన్యాలు ఉల్లి ధరలలో స్థిరత్వానికి దారితీశాయి. దిగుమతిదారులు, పరిశోధనా సంస్థలు, వాణిజ్య సంఘాలు మొదలైన వారితో తరచుగా సంభాషించడం ద్వారా నిత్యావసర వస్తువుల ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు , లభ్యత ను కేంద్రం నిశితంగా గమనిస్తున్నదని వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్ సింగ్ ఈ రోజు ఢిల్లీ లో మీడియా సమావేశంలో తెలిపారు.

బఫర్ స్టాక్ పెంచడానికి, ప్రభుత్వం 1.00 లక్షల టన్నుల దిగుమతి చేసుకున్న కంది, 50,000 టన్నుల దిగుమతి చేసుకున్న మినుము లను కొనుగోలు చేయడం ప్రారంభించింది.ప్రస్తుతం భారత

ప్రభుత్వం పిఎస్ఎఫ్ , పిఎస్ఎస్ ల కింద 43.82 లక్షల టన్నుల వివిధ పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ను కలిగి ఉంది. వివిధ సంక్షేమ పథకాల కింద రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ద్వారా పంపిణీ చేయడం కోసం జారీ ధర పై కిలోకు రూ.8 డిస్కౌంట్ ధరకు అందుబాటులో ఉన్న ఈ స్టాక్ నుంచి చనా ను రాష్ట్రాలకు కేటాయించారు.

ఇప్పటి వరకు ఉత్తర ప్రదేశ్ , గుజరాత్ , హిమాచల్ ప్రదేశ్ , తమిళనాడు నుండి అందిన ఇండెంట్ ఆధారంగా 88,600 మెట్రిక్ టన్నుల చనా ను ఈ రాష్ట్రాలకు కేటాయించారు.

దేశీయ లభ్యతను పెంపొందించడం కోసం పప్పుధాన్యాల దిగుమతులు సాఫీగా, అంతరాయం లేకుండా జరిగేలా కంది, మినపప్పు దిగుమతిని 31.03.2023 వరకు 'ఫ్రీ కేటగిరీ' కింద ఉంచారు. కంది కి సంబంధించి, ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 27.07.2021 నుండి సున్నాకు తగ్గించారు సున్నా వ్యవసాయ మౌలిక సదుపాయాలు అభివృద్ధి సెస్ ను 13.02.2022 నుండి 30.09.2022 వరకు తిరిగి 31.03.2023 వరకు పొడిగించారు.

నిత్యావసర వస్తువుల చట్టం, 1955లోని సెక్షన్ 3(2)(హెచ్), 3(2)(ఐ) కింద కంది నిల్వదారులు నిల్వ వివరాలు తప్పనిసరిగా వెల్లడించే నిబంధన అమలు చేయాలని, నిల్వలను తనిఖీ చేయాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ 2022 ఆగస్టు 12న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆన్ లైన్ మానిటరింగ్ పోర్టల్ లో నిల్వదారుల సంస్థలు తమ వద్ద ఉన్న

స్టాక్ డేటాను వారానికొకసారి అప్ లోడ్ చేసేలా ఆదేశించాలని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు స్పష్టం చేసింది. అంతేకాకుండా, స్టాక్ హోల్డర్లు కంది నిల్వలను బహిర్గతం చేయడాన్ని పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను నియమించాలని కూడా రాష్ట్రాలను కోరారు.

మార్కెట్ కు తక్కువ వచ్చే సీజన్ లో కూడా ఉల్లి రిటైల్ ధరలను స్థిరంగా ఉంచడానికి, కేంద్రం 2022 రబీలో 2.50ఎల్ ఎం టి (లక్ష మెట్రిక్ టన్నుల) ఉల్లి బఫర్ నిల్వలను ఏర్పాటు చేసింది. ధరల పెరుగుదలను నియంత్రించడానికి బఫర్ నుంచి ఉల్లిపాయ సరఫరాను ప్రారంభించారు. నేషనల్ ఆనియన్ బఫర్ స్టాక్ నుండి 14 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లోని వివిధ మార్కెట్లకు 54,000 టన్నుల ఉల్లిని కేంద్రం విడుదల చేసింది.

దీని ఫలితంగా ఏడాది పొడవునా ఉల్లి ధరలు స్థిరంగా ఉన్నాయి. అంతేకాకుండా, ఉల్లి రిటైల్ ధరలను స్థిరంగా ఉంచడానికి, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు, మదర్ డెయిరీ, సఫాల్, ఎన్ సి సి ఎఫ్, కేంద్రీయ భండార్లకు ఉల్లిని క్వింటాలుకు రూ .800 చొప్పున సెంట్రల్ బఫర్ స్టాక్ నుండి తీసుకోవడానికి అనుమతించింది.

కేంద్ర ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణ, విధానపరమైన నిర్ణయాల కారణంగా, సాధారణ సీజనల్ ధరల పెరుగుదల మినహా, ప్రధాన పప్పుధాన్యాల అఖిల భారత సగటు రిటైల్ ధరలు సంవత్సరం ప్రారంభం నుండి చాలా స్థిరంగా ఉన్నాయి. గత నెలలో శనగ పప్పు , కంది పప్పు అఖిల భారత సగటు ధరలు స్వల్పంగా తగ్గాయి, అయితే కందిపప్పు, మినపప్పు పెసరపప్పు ఆల్ ఇండియా సగటు ధరలు అదే కాలంలో స్వల్ప పెరుగుదలతో స్థిరంగా ఉన్నాయి. ఉల్లి అఖిల భారత సగటు రిటైల్ ధర గత సంవత్సరంతో పోలిస్తే 28% గణనీయమైన తగ్గుదలను నమోదు చేసింది.

నిత్యావసర వస్తువుల పరిస్థితి, వాటి ధరల పోకడలను సమీక్షించడానికి, దిగుమతులు, ఉత్పత్తిని పెంచడం, స్టాక్ పరిమితులను విధించడం, దిగుమతి ఎగుమతి నిబంధనలు మొదలైన వాటి ద్వారా ధరలను స్థిరంగా ఉంచడానికి వివిధ విధాన జోక్యాల ద్వారా లభ్యతను పెంచే చర్యలను సూచించడానికి ఇంటర్ మినిస్టీరియల్ కమిటీ (ఐఎంసి), కార్యదర్శుల కమిటీ (సిఓఎస్) ద్వారా క్రమం తప్పకుండా సమీక్షలు.

నిత్యావసర వస్తువుల పరిస్థితి, వాటి ధరల పోకడ, దిగుమతుల ద్వారా ధరలను స్థిరంగా ఉంచడానికి వివిధ విధాన జోక్యాల ద్వారా లభ్యతను పెంచడానికి చర్యలు, ఉత్పత్తిని పెంచడం, స్టాక్ పరిమితులను విధించడం, దిగుమతి ఎగుమతి నిబంధనలు మొదలైన అంశాలను ఇంటర్- మినిస్టీరియల్ కమిటీ (ఐ ఎం సి) సెక్రటరీల కమిటీ (సి ఓ ఎస్) క్రమ పద్ధతి లో సమీక్షిస్తున్నాయి.

వ్యవసాయ క్షేత్రం/మండీ వద్ద రైతులు/రైతు సంఘాల నుంచి నేరుగా కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహించడం ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం , పప్పుధాన్యాలు, ఉల్లిపాయలు , బంగాళాదుంప వంటి నిత్యావసర వస్తువుల ధరల అస్థిరతను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి (పిఎస్ఎఫ్) ఏర్పాటు చేసింది. ధర స్థిరత్వాన్ని ధృవీకరించడం కోసం తక్కువ లభ్యత సీజన్ లో ధరలను తటస్థ పరిచే ఉద్దేశ్యంతో ఉల్లిపాయలు, పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ని పి ఎస్ ఎఫ్ కింద నిర్వహిస్తారు.వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేటప్పుడు ఈ జోక్యాలు మార్కెట్ కు తగిన సంకేతాలను పంపడానికి , ఊహాజనిత, అక్రమ నిల్వ కార్యకలాపాలను నియంత్రించడానికి కూడా సహాయపడతాయి.

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ 22 నిత్యావసర వస్తువుల (తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, వంటనూనెలు, కూరగాయలు మరియు ఇతరాలు) ధరలను పర్యవేక్షిస్తుంది. ధరల డేటా, విశ్లేషణాత్మక అవుట్ పుట్ నాణ్యతను మెరుగుపరచడానికి, డిపార్ట్ మెంట్ 2022 జనవరి 1 నాటికి ధరల సేకరణ కేంద్రాల సంఖ్యను 179 నుండి ఇప్పటి దాకా 311 కేంద్రాలకు పెంచడం ద్వారా భౌగోళిక పరిధిని విస్తరించింది. ధరల పర్యవేక్షణ ప్రక్రియ దృఢత్వాన్ని మెరుగుపరచడానికి, సమాచార ఆధారిత దృష్టాంతాన్ని అభివృద్ధి చేయడానికి డిపార్ట్ మెంట్ ప్రిడిక్టివ్ ఎనలిటిక్స్ , దృష్టాంత నిర్మాణ నమూనాల కోసం శాస్త్రీయ పద్ధతులను ఉపయోగిస్తుంది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిఎం-కిసాన్ సమ్మాన్ సమ్మేళన - 2022 (2022 అక్టోబర్ 17న) సందర్భంగా పప్పు దినుసుల ఉత్పత్తిలో 70% పెరుగుదల పై సంతోషం వ్యక్తం చేసి, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పప్పుధాన్యాల ఉత్పత్తికి సంబంధించి 2015 లో తాము తమ ఇచ్చిన పిలుపు ను ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో మేము వ్యవసాయాన్ని ఆకర్షణీయంగా సుసంపన్నంగా మారుస్తాము" అని అంటూ ప్రధాన మంత్రి రైతులు స్టార్టప్ లకు అభినందన లు తెలుపుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

ప్రధాని మోదీపై క్రేజ్ తగ్గింది.. ప్రత్యామ్నాయ శక్తిగా సీఎం కేసీఆర్ : మంత్రి జగజదీష్ రెడ్డి

నల్లగొండ , అక్టోబర్ 22:దేశం లో ప్రధాని నరేంద్రమోదీ క్రేజ్ తగ్గిందని, ఇప్పుడు దేశం అంతటా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యామ్నాయ శక్తిగా మారారని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్‌లో మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై క్రేజ్ తగ్గిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యామ్నాయ శక్తిగా మారారు అన్నారు. దశ,దిశలా కేసీఆర్ కీర్త వ్యాపిస్తున్నందున కమలనాథులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఢిల్లీకి కేసీఆర్ భయం పట్టు-కుందని, ఆ భయంతోటే ప్రతిపక్షాలను బలహీన పరచే కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలను అస్థిర పరచే కుయుక్తులు చేస్తున్నారని అందులో భాగమే మునుగోడు ఉప ఎన్నిక అన్నారు. టీఆర్ఎస్‌ను నిలువరించే కుట్రలో భాగమే ఉప ఎన్నిక వచ్చిందన్నారు. తెలంగాణా సంక్షేమ పథకాలు సరిహద్దు రాష్ట్రాలను దాటుతున్నాయని, గుజరాత్‌లోనూ తెలంగాణ పథకాల గురించి చర్చ మొదలైందన్నారు. కుటుంబ స్వార్థం కోసమే రాజగోపాల్ రాజీనామా చేశారని, బిజెపి ఎత్తుగడలో ఆయన ఒక పావుగా మారాడన్నారు. మునుగోడుకు కొత్తగా వచ్చింది అమిత్ షా, నడ్డా లే, ఉద్యమ కాలం నుండే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మునుగోడు ప్రజలకు సుపరిచితమే అన్నారు. వరద కాలువలే ఫ్లోరోసిస్‌కు శాశ్వత పరిష్కారమని, ఆరు ఏండ్లలో ఫ్లోరోసిస్‌ను పారద్రోలిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణా సమాజం కోవర్ట్ రాజకీయాలను కోరుకోవడం లేదన్నారు. జాతీయ స్థాయిలో బిజెపిని నిలువరించాలన్నదే వామపక్షాల అభిమతం అని, మునుగోడులో మద్దతు అందులో భాగమే అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు తథ్యమని, రెండోస్థానం కోసమే కాంగ్రెస్, బిజెపిలు పోటీ- పడుతున్నాయి మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త రవి కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 22:మునుగోడు ఉపఎన్నికల వేళ అధికార టీఆర్ఎస్‌లోకి వలసలు జోరు కొనసాగుతున్నది.

బహుజనబంధు సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇతర పార్టీల్లోని బడుగు బలహీనవర్గాల నాయకులు టీఆర్ఎస్‌లోకి క్యూకడుతున్నారు.బీసీ కార్యకర్తలు, నాయకుల పట్ల బీజేపీ నాయకత్వం అనుసరిస్తున్న తీరు నచ్చకపోవడంతో సీనియర్ నేత, ఉద్యోగ సంఘాల మాజీ నాయకుడు స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కారెక్కిన విషయం తెలిసిందే.

తాజాగా శ్రవణ్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త పనస రవి కుమార్ టీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

తెలంగాణకి కాబోయే సీఎంని.. నన్నే ఆపుతారా.. కేఏపాల్

హైదరాబాద్, అక్టోబర్ 22:ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏపాల్ మునుగోడు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. దాంతో అధికారులు కేఏ పాల్ వాహనాన్ని అడ్డుకోగా, ఆయన వారిపై మండిపడ్డారు.చండూరులో ప్రజాశాంతి పార్టీకి చెందిన రెండు ప్రచార వాహనాలు ముందు వెళుతుండగా, వాటి వెనుక కేఏ పాల్ వాహనం వస్తోంది. అయితే కేఏ పాల్ వాహనాన్ని అధికారులు నిలిపివేశారు. దాంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కేఏ పాల్? నన్నే ఆపుతారా? ఎవరిచ్చారు మీకు ఈ అధికారం .. నేను తెలంగాణకు కాబోయే సీఎంను? రెస్పెక్ట్ ఇవ్వండి అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ తన ఫాలోవర్ అని, తాను అనుమతి తీసుకునే ప్రచారం చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ క్రమంలో, తనను ఆపిన అధికారిని నీ పేరేంటని ప్రశ్నించారు. ఆ అధికారి చెప్పకపోయేసరికి మెడలోని ఐడీ కార్డు పట్టుకుని అందులోని పేరును చూసే ప్రయత్నం చేశారు. ఈ దశలో ఇతర అధికారులు జోక్యం చేసుకుని కేఏ పాల్ కు సర్దిచెప్పడంతో ఈ వ్యవహారం అంతటితో ముగిసింది. కేఏ పాల్ తన అనుచరులతో కలిసి అక్కడ్నించి వెళ్లిపోయారు.

దీపావళి పండుగ శోభను సంతరించుకున్న "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల

ఖమ్మం, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాలలో దీపావళి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

చిన్నారులు దీపాలను అలంకరించి టపాసులు కాల్చి స్వీట్లు ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాఠశాలను దీపాలతో అలంకరించి చిన్నారులు ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చీకట్లు అన్ని తొలగిపోయి వెలుగులతో జీవితాలు ముందుకు సాగాలని ఆ భగవంతుని చిన్నారులు ప్రార్థించారు.

పండగ యొక్క ప్రాముఖ్యత అదేవిధంగా చెడుపై సాధించిన విజయంగా దీపావళి పండుగనుజరుపుకుంటామని అనాదిగా ఈ సంప్రదాయం కొనసాగుతుందని, ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం భవిష్యత్ తరాలకు ఉందని వారు అన్నారు,

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, కాలుష్య రహిత మందు సామాగ్రిని మాత్రమే వినియోగిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాలని అవసరం ఉందని, తద్వారా పర్యావరణ పరిరక్షణ కాపాడుకోగలుగుతామని, టపాసులు కాల్చేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పెద్దలు బాధ్యత తీసుకొని చిన్నారుల చేత తగు జాగ్రత్తలతో పండుగ వాతావరణం జరుపుకోవాలని, అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని చిన్నారులకు తెలియపరచాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తు తరాలకు ఈ సంప్రదాయం ఈ పండుగను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు.

కుటుంబ సభ్యులు బంధువులతో సంతోషాల నడుమ వెలుగుల మధ్య "దీపావళి పండుగ" జరుపుకుంటామని,విద్యార్థులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, స్మార్ట్ కిడ్జ్ పాఠశాల యాజమాన్యం సిబ్బంది ఎప్పుడూ పండగల యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేయుటకు పెద్ద ఎత్తున పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య మరియు ప్రిన్సిపాల్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాయమాటలతో మోసం చేస్తున్న బీజేపీని నమ్మొద్దు : మంత్రి ఎర్రబెల్లి

చండూరు, అక్టోబర్ 22: మునుగోడు ఎన్నికల్లో ఓటర్లకు మాయమాటలు చెప్పి గెలిచేందుకు మరోసారి చేస్తున్న బీజేపీ మోసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చండూర్ మున్సిపాలిటీ 2, 3 వార్డులకు సంబంధించిన యువ సమ్మేళనం సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక, హుజూరాబాద్ లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రస్తుతం మునుగోడు ఎన్నికల్లోనూ అదే హామీతో ఓటర్లను మభ్యపెడుతుందని ఆరోపించారు.

బీజేపీ పాలనలో నిత్యావసర ధరలు పెంచారని, ప్రభుత్వ సంస్థ

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 22: నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పోచారం చెరువులో 6 లక్షల 28 వేల రొయ్యలు ,12 లక్షల 48 వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య కారుల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.

మత్స్యకారులకు ఉచితంగా కట్ల, రవ్వు, బొచ్చ వంటి పెంపకానికి అనువుగా ఉన్న చేప పిల్లలను అందజేస్తున్నదని తెలిపారు. రాబోయే కాలంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో విత్తనోత్పత్తి చేసి ఇక్కడే చేప పిల్లలను చెరువులో విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. గతంలో మత్స్య సంపద ఆంధ్రాలోనే ఉండేదన్న భావనను తొలగించారని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి చొరవతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసి వర్షపు నీటిని ఒడిసి పట్టడం, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులను నింపడం ద్వారా మత్స్య సంపదను పెంచి చరిత్రను తిరగ రాశారని అన్నారు. జిల్లాలో ఘనపూర్, కొంటూర్, హల్దీ వాగు వంటి చెరువులతో పాటు చెక్ డ్యామ్ లు ఉన్న దగ్గర 5 కోట్ల 4 లక్షల చేప పిల్లలను పెంచుతున్నారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుమలలో ధర్మ రథాల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు

తిరుపతి, అక్టోబర్ 22: తిరుమల పవిత్రత, పర్యావరణ పరిరక్షణలో టీటీడీ మరో ముందడుగు వేసింది. తిరుమలలో భక్తుల కోసం నడుపుతున్న ధర్మ రథాల (ఉచిత బస్సుల) స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ ఏర్పాట్లకు సంబంధించి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తిరుమల అన్నమయ్య భవనంలో ఒలెక్ట్రా కంపెని ప్రతినిధులు, ఆర్‌టీసీ, టీటీడీ అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, సీఎం జగన్ ఆదేశాల మేరకు తిరుమలను కాలుష్య రహిత పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ బాటిళ్ళు, కవర్ల నిషేధం కూడా ఇందులో భాగమన్నారు. తొలివిడతగా తిరుమలలో పనిచేసే అధికారులకు విద్యుత్‌తో నడిచే కార్లను అందజేసినట్లు తెలిపారు.

తిరుమలలో భక్తుల కోసం నడుపుతున్న ధర్మ రథాల స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు 10 బస్సులు విరాళంగా ఇవ్వాలని ఒలెక్ట్రా కంపెని అధినేత కృష్ణారెడ్డిని కోరానని సుబ్బారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు రూ.15 కోట్ల విలువ చేసే 10 విద్యుత్ బస్సులను విరాళంగా అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. బస్సుల డిజైనింగ్, నిర్వహణపై దృష్టి సారించామన్నారు. భక్తులకు సదుపాయంగా ఉండేలా బస్సులను డిజైన్ చేయాలని సూచించినట్లు ఆయన చెప్పారు. తుది దశలో తిరుమలలో తిరిగే ట్యాక్సీలు, ఇతర అద్దె వాహనాల స్థానంలో టీటీడీ బోర్డు సహకారంతో బ్యాంకు రుణాలు ఇప్పించి విద్యుత్ వాహనాలు ఏర్పాటు చేయనున్నట్లు సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఒలెక్ట్రా కంపెని ప్రతినిధులు బస్సుల డిజైన్లు, నిర్వహణ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కోరిక మేరకు 10 విద్యుత్ బస్సులు విరాళంగా అందించడం శ్రీ వేంకటేశ్వరస్వామి తమకు అందించిన గొప్ప వరంగా భావిస్తున్నామని కంపెని సీఎండీ ప్రదీప్ చెప్పారు. ఆర్‌టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపినాథ్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి, టీటీడీ రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథ్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. సమీక్ష అనంతరం తిరుమల అన్నమయ్య భవనం నుంచి లేపాక్షి సర్కిల్ వరకు అధికారులతో కలిసి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విద్యుత్ బస్సులో ప్రయాణించారు.

పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న పరికపల్లి

ఖమ్మం, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామపంచాయతీ, అనంతరం గ్రామంలో, దుంపల దానియేలు సునీత కుమార్తె షర్మిల పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, పెద్ద మునగాల సర్పంచ్ పరిక పల్లి శ్రీనివాస్, పొంగులేటి యూత్ అధ్యక్షుడు ఊటుకూరు రంజిత్, మత్స్యకారుల శాఖ సెక్రెటరీ దేవరకొండ కొండలు, వెంకటరమణ, మత్స్యకారుల శాఖ డైరెక్టర్ దుంపల కిషోర్, దామాల అశోక్, బైరం బాలరాజు, తదితరులు ఉన్నారు.

వివిధ దేశాల ప్రతినిధులతో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:గుజరాత్‌లోని గాంధీనగర్‌లో అక్టోబర్ 20, 2022న జరిగిన 12వ డిఫెక్స్‌పోకు ప్రదర్శనకు హాజరైన మడగాస్కర్, మొజాంబిక్, మంగోలియా, సురినామ్‌లకు చెందిన ప్రతినిధులతో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న భారతదేశం-ఆఫ్రికా రక్షణ చర్చలు ఆ ఇండియన్ ఓషియన్ రీజియన్ ప్లస్ కాంక్లేవ్లో పాల్గొన్నారు. వరుస సమావేశాలలో భాగంగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మడగాస్కర్ జాతీయ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ రకోటోనిరినా లియోన్ జీన్ రిచర్డ్‌తో సమావేశమయ్యారు; మరోవైపు మొజాంబిక్ జాతీయ రక్షణ మంత్రి మిస్టర్ క్రిస్టోవావో ఆర్తుర్ చుమే; మంగోలియా రక్షణ మంత్రి శ్రీ స్లైఖన్‌బయార్ గురెడ్ మరియు సురినామ్ రక్షణ మంత్రి శ్రీమతి కృష్ణకోమెరీ మథోయోరాతో కూడా చర్చలు జరిపారు. పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని విస్తరించుకోవడానికి మార్గాలను గుర్తించడంపై కూడా ఈ సమావేశంలో దృష్టి సారించారు. సమావేశాలలో రక్షణ సహకారానికి గల పూర్తి అవకాశాలను గురించి చర్చించారు.

బంధన్ వేడుక సందర్భంగా 451 అవగాహన ఒప్పందాలు, టీ ఓ టీ ఒప్పందాలు మరియు ఉత్పత్తుల ఆవిష్కారాలకులకు వేదికైన అతిపెద్ద రక్షణ ప్రదర్శన డెఫ్ఎక్స్‌పో - 2022

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:అక్టోబరు 20, 2022న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 12వ డెఫ్ఎక్స్‌పో యొక్క బంధన్ వేడుకలో నాలుగు వందల యాభై ఒక్క (451) అవగాహనా ఒప్పందాలు, సాంకేతికత బదిలీ ఒప్పందాలు మరియు ఉత్పత్తి ఆవిష్కారాలు జరిగాయి. 451లో 345 అవగాహన ఒప్పందాలు, 42 ప్రధానమైన ప్రకటనలు, 46 ఉత్పత్తి ఆవిష్కారాలు మరియు 18 టీ ఓ టీ లు జరిగాయి. వీటిలో గుజరాత్ కి చెందిన 28 అవగాహన ఒప్పందాలు మరియు ఒక ఉత్పత్తి ప్రారంభం అయ్యాయి. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మరియు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రూ. 6,800 కోట్ల విలువైన 70 హెచ్‌టిటి-40 స్వదేశీ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం ఒప్పందం కుదుర్చుకున్నాయి.

మూడు రోజులు జరిగిన డెఫ్ఎక్స్‌పో ముగింపు వేడుకలో తన ప్రసంగంలో, రక్షణ మంత్రి ఈవెంట్ యొక్క 12వ ఎడిషన్ భారత రక్షణ రంగం యొక్క వృద్ధి పరాక్రమంపై ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించిందని నొక్కిచెప్పారు. ఇది స్వావలంబన యొక్క కొత్త శకానికి నాంది అని ఆయన పేర్కొన్నారు, దీనిలో బలమైన మరియు సంపన్నమైన 'నవభారతం' ప్రధాన ప్రపంచ శక్తులతో భుజం భుజం కలిపి నిలబడటానికి పూర్తిగా సిద్ధంగా ఉంది. రాబోయే కాలంలో భారతదేశం ప్రపంచ రక్షణ రంగ ఉత్పత్తి కేంద్రంగా అవతరించబోతోందనడానికి ఈ ఈవెంట్ యొక్క గొప్ప విజయమే నిదర్శనం.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం మరియు విధానాల వల్ల గత కొన్నేళ్లుగా ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ట పెరిగిందనేది ఒక వాస్తవికత.రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్' దార్శనికత, ఎగుమతులు త్వరలో పెరుగుతాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

12వ డిఫెక్స్‌పోను ఘనంగా విజయవంతం చేసినందుకు వివిధ దేశాల రక్షణ మంత్రులు సీనియర్ అధికారులతో పాటు ప్రపంచం నలుమూల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన వ్యాపార నాయకులకు రక్షణ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రక్షణ మరియు వాయు రంగంలో తయారీ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న 'నవభారతం' యొక్క ఉత్సాహం మరియు చొరవ కు ప్రతినిధులందరూ సాక్షులని ఆయన అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సవాళ్లు ఎదురైనప్పటికీ, డిఫెక్స్‌పో 2022 విజయవంతంగా నిర్వహించడం 'నవభారతం' యొక్క శక్తివంతమైన సామర్థ్యాన్ని మరియు తిరుగులేని స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

వివిధ దేశాలతో భారతదేశం రక్షణ సహకారాన్ని పెంపొందించుకోవడానికి మరియు పరస్పర ఆసక్తి ఉన్న అంశాలను చర్చించడానికి డిఫెక్స్‌పో 2022 ఒక వేదికగా ఉపయోగపడిందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. డిఫెక్స్‌పోలో చురుకుగా పాల్గొన్న వివిధ దేశాల రక్షణ మంత్రులతో తన ఫలవంతమైన చర్చలు, అలాగే హిందూ మహాసముద్ర ప్రాంతం ప్లస్ (ఎాఖీ+) కాన్క్లేవ్‌ను విజయవంతంగా నిర్వహించడం గురించి ఆయన వివరించారు. ఐ ఓ ఆర్ భారతదేశానికి వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతంగా పేర్కొన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, భద్రత మరియు శ్రేయస్సును కొనసాగించడానికి భద్రత మరియు ఈ ప్రాంతంలో అందరి వృద్ధి (సాగర్) లో ప్రధానమంత్రి దూరదృష్టిని ఆయన పునరుద్ఘాటించారు.

అనేక దేశాల నుండి ఉన్నత స్థాయి ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ఎగ్జిబిటర్లు, దేశంతో పాటుగా చేరిన కంపెనీలు పాల్గొనడం ద్వారా డిఫెక్స్‌పో 2022 యొక్క అద్భుతమైన విజయం స్పష్టమవుతుందని రక్షణ మంత్రి నొక్కిచెప్పారు. పెద్ద సంఖ్యలో అవగాహన ఒప్పందాలు, ఉత్పత్తి ప్రారంభాలు, ప్రధాన ప్రకటనలు, వ్యాపార సంస్థలతో డీ ఆర్ డీ ఓ యొక్క సాంకేతిక ఒప్పందాల బదిలీలు దేశంలో అభివృద్ధి చెందుతున్న బలమైన రక్షణ పర్యావరణ వ్యవస్థకు సాక్ష్యంగా మరియు రక్షణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి లక్ష్యం సాధించడానికి మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ వరల్డ్' ఒక పెద్ద అడుగు అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, భారతదేశం పూర్తి స్వావలంబన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది, అనేక రంగాలు 'ఆత్మనిర్భర్' స్వయం సమృద్ధి దిశ గా మరియు ప్రపంచ సరఫరాదారులుగా మారుతున్నాయి. స్వావలంబనను ప్రోత్సహించడం మరియు రక్షణ ఎగుమతులను పెంచడం అనే జంట లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ వృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. 2025 నాటికి దేశం రూ. 35,000 కోట్ల రక్షణ ఎగుమతి లక్ష్యాన్ని చేరుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. డిఫెక్స్‌పో 2022 యొక్క ఉత్సాహాన్ని మరిన్ని సహకారాల ద్వారా కొత్త రంగాల్లో ముందుకు తీసుకువెళ్లగలమని, ఇది భారతదేశాన్ని అగ్రగామి రక్షణ తయారీదారుగా ఎగుమతిదారుగా అభివృద్ధి చేయడంలో దోహదపడుతుందని, ప్రభుత్వ ఆకాంక్ష 2047 సాకారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రక్షణ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు కేవలం దేశ ఆధిపత్యాన్ని స్థాపించే లక్ష్యంతో కాదని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. "భారతదేశం ఎల్లప్పుడూ ప్రపంచం మొత్తాన్ని తన కుటుంబంగా పరిగణించింది మరియు అందరికీ సంక్షేమం మరియు ప్రపంచ శాంతి స్ఫూర్తితో ముందుకు సాగింది. మేము వ్యక్తిగతంగా అలాగే ప్రపంచంలోని సామూహిక ప్రయోజనాలను కాపాడాలని విశ్వసిస్తాము. మా స్వావలంబన ప్రయత్నాలు దేశం మరియు ప్రజలు భవిష్యత్తు ముప్పుల, ప్రమాదాల నివారణకు రక్షణను నిర్ధారించడం కోసమే "అని ఆయన అన్నారు.

గుజరాత్ గవర్నర్ శ్రీ ఆచార్య దేవవ్రత్, రక్షణ శాఖ సహాయ రమంత్రి శ్రీ అజయ్ భట్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, రక్షణ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ మరియు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే మరియు రక్షణ శాఖ ఓ ఎస్ డీ శ్రీ గిరిధర్ అరమనే వేడుకకు హాజరయ్యారు

భౌగోళిక-రాజకీయ సవాళ్లకు ప్రతిస్పందించేందుకు ఆత్మనిర్భరత ద్వారా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:రక్షణ రంగ ఆత్మనిర్భరత రెండు అంశాలపై ఆధారపడి ఉంటుందని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పరిశ్రమ యొక్క రెండు విభాగాలైన, తయారీదారులు- సరఫరా అదేవిధంగా సాయుధ బలగాలు- వినియోగదారులు, డిమాండ్‌పై ఆధారపడి ఉంటుందని మంత్రి అన్నారు. అక్టోబర్ 20, 2022న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 12వ డిఫెక్స్‌పోలో భాగంగా ఫిక్కీ, సమీకృత రక్షణ సిబ్బంది ప్రధాన కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన 'ఆత్మనిర్భర్ భారత్ ఆ మేక్ ఇన్ ఇండియా: సాయుధ బలగాల కోసం రోడ్‌మ్యాప్' అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ భారత రక్షణ రంగంలోని ఈ రెండు విభాగాల సమన్వయంతో సరికొత్త శిఖరాలను చేరుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు. సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, రక్షణ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం యొక్క స్వదేశీకరణ ఆవశ్యకతను తెలిపారు. ప్రత్యర్థులకు మనం అందించే ప్రతిస్పందనలో కొత్తదనంలో ఉండాలని ఆయన తెలిపారు. వేగంగా మారుతున్న భౌగోళిక-రాజకీయ వాతావరణంలో సవాళ్లను ఎదుర్కోవడంలో సంసిద్ధత, ముఖ్యంగా పొరుగు ప్రాంతాల చర్యలు, ఇటీవలి కాలంలో పెరిగాయని అన్నారు. అందుకోసం ఈ పురోగతిని కొనసాగించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

మిలిటరీ సామగ్రిని కొనుగోలు చేయడం ఆలస్యమైందని, వాటి ప్రత్యేకత రాజీపడిందని, అలాగే ఇది ఇతరుల ప్రమాణాల కంటే తక్కువగా ఉందని రక్షణ మంత్రి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, భారత్ స్వదేశీకరణ చేయడం అత్యవసరం. మూలధన అందుబాటు, సాంకేతికతను అందుబాటులో ఉంచడం, పరిశోధనాభివృద్ధి పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి, పెద్ద మార్కెట్ ద్వారా మన రక్షణ పరిశ్రమను బలోపేతం చేయడానికి తీసుకున్న వివిధ చర్యలను మంత్రి తెలిపారు. 2022-23 సంవత్సరానికి దేశీయ పరిశ్రమకు మూలధన సేకరణ బడ్జెట్‌లో 68% రిజర్వేషన్లు పెట్టడం జరిగింది, ప్రైవేట్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు మరియు అంకుర సంస్థల నుండి దేశీయ మూలధన సేకరణలో 25%, పరిశ్రమలను ప్రోత్సహించడానికి రక్షణ రంగ పరిశోధనాభివృద్ధి బడ్జెట్‌లో 25% రిజర్వేషన్లు, అంకుర సంస్థలు, అకాడెమియా, డిఫెన్స్ ఇన్నోవేషన్ స్టార్ట్-అప్ ఛాలెంజెస్ మరియు టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ ఇవన్ని ప్రైవేట్ పరిశ్రమ మరియు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలని మంత్రి వివరించారు.

రక్షణ రంగ ఉత్పత్తులు, సాంకేతికతలో నాణ్యత యొక్క ప్రాముఖ్యతను శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు, ఈ విషయంలో రాజీపడితే మన జాతీయ ప్రయోజనాలను, గర్వాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. జాతీయ-అంతర్జాతీయ వేదికలపై మన రక్షణ పరిశ్రమకు ఒక గుర్తింపును కల్పించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ రక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని ఆయన వాటాదారులందరికీ ఉద్బోధించారు. రక్షణ మంత్రి దేశీయ పరిశ్రమకు వారి నిరంతర మద్దతు కోసం సాయుధ దళాలకు విజ్ఞప్తి చేశారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత కోసం వారు అందిస్తున్న సహకారాన్ని మంత్రి ప్రశంసించారు. 2022 అక్టోబరు 19న డిఫెన్స్ ఎక్స్‌పో నాల్గవ జాబితాను విడుదల చేయడంతో 400కు పైగా వస్తువులు ఇప్పుడు స్వదేశీకరణ జాబితాలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మన అవసరాలను తీర్చడానికి స్వదేశీ, దిగుమతి చేసుకున్న వస్తువుల మధ్య సమతుల్యత అవసరమని ఆయన సూచించారు. సాధారణంగా మనం మన స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యంపై దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సెమినార్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి మరియు తయారీలో స్వావలంబన సాధించకుండా ఏ దేశం కూడా పటిష్టంగా ఎదగలేదని దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇటీవలి పరిణామాలు ప్రాంతీయ ప్రపంచ స్వభావం యొక్క పెళుసు స్వభావాన్ని వారితో పంచుకున్నారు. రక్షణలో ఆత్మనిర్భరతపై ఉన్న నమ్మకాన్ని బలపరుస్తున్నాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న భౌగోళిక-రాజకీయ పరిణామాలలో మూడు సేవలు ఆత్మనిర్భరత యొక్క ప్రాముఖ్యతను గుర్తించాయని, ఇది స్వదేశీకరణ జాబితాలలో ప్రతిబింబించిందని ఆయన అన్నారు. జనరల్ చౌహాన్ హాజరైన వాటాదారులతో మాట్లాడుతూ, రూ. 62,000 కోట్లతో ఒప్పందాలపై ఇప్పటికే సంతకాలు జరిగాయన్నారు. సుమారు రూ. 7 లక్షల కోట్ల భారత రక్షణ పరిశ్రమతో కొనుగోళ్లలో వివిధ దశల్లో ఉన్నాయి. ఐఎన్ఎస్ విక్రాంత్‌ను ప్రారంభించడం, హెచ్ఏఎల్ అభివృద్ధి చేసిన లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌ను భారత వైమానిక దళంలోకి చేర్చడం, దేశీయంగా రూపొందించిన ఆయుధ వ్యవస్థల విస్తరణ వంటి ఈ రంగంలో సాధించిన విజయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. భారత రక్షణ స్థాపన, ప్రైవేట్ సంస్థలు మరియు విదేశీ ఓఈఎంల మధ్య సహకారానికి భారతదేశ ఆత్మనిర్భరత నమూనా విముఖంగా లేదని కూడా జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.

ఈ సెమినార్ కు త్రివిధ దళాధిపతులు, దేశీయ పరిశ్రమల ప్రతినిధులు, భారత ప్రభుత్వానికి చెందిన అధికారులు హాజరయ్యారు.

రక్షణ, ఎయిరోస్పేస్ రంగంలో 2021-22 సంవత్సరానికి ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేసిన రక్షణమంత్రి శ్రీరాజ్‌నాథ్ సింగ్.

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రక్షణ, ఎయిరోస్పేస్ రంగంలో 2021-22 సంవత్సరానికి రక్షామంత్రి అవార్డ్స్‌ఫర్ ఎక్సలెన్స్‌ను భారత రక్షణ పరిశ్రమలకు అందజేశారు. ఇందులో ప్రైవేటు రంగానికి చెందిన సంస్థలు కూడా ఉన్నాయి. గుజరాత్ లోని గాంధీ నగర్‌లోజరిగిన 12వ డిఫెక్స్‌పోలో భాగంగా అక్టోబర్ 20,2022న ఈ అవార్డులను రక్షణమంత్రి అందజేవారు.వివిధ కేటగిరీల కింద మొత్తం 22 అవార్డులను అందజేశారు. దిగుమతులకు ప్రత్యామ్నాయం, దేశీయత, ఆవిష్కరణలు, సాంకేతిక అద్భుత సాధన, ఎగుమతులకు వీలుక ల్పించడం వంటి రంగాలకు వీటిని ఇచ్చారు. ఈ 22అవార్డులలో 13 అవార్డులను ప్రైవేటు సంస్థలు దక్కించుకున్నాయి. మిగిలిన వాటిని డిపిఎస్‌యులు, పిఎస్‌యులు దక్కించుకున్నాయి. ఈ అవార్డులు వివిధ సంస్థల స్థాయిలో భారీ , మధ్యతరహా, చిన్న తరహా స్టార్టప్‌ఎంటర్‌ప్రైజ్‌లకు అన్ని కేటగిరీలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వీటిని అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షణమంత్రి ,ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశం, సంస్థాగత పనితీరుకు సంబంధించి ఆల్‌రౌండ్ ఎక్సలెన్స్‌కు వీలుకల్పిస్తూ , రక్షణ, ఎయిరోస్పేస్ రంగాలలో భారతదేశ పునాదిని పటిష్టం చేసేందుకు , ఈ రంగంలోని ఆణిముత్యాలను గుర్తించి ప్రత్యేకించి ఎంఎస్ఎంఇ, స్టార్టప్‌రంగాలలో ప్రతిభగలవారిని గుర్తించి వారిని ఇతరులకు మార్గదర్శకులుగా చూపేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవార్డులను 2022నుంచి తిరిగి ఏర్పాటుచేసినట్టు చెబుతూ, ప్రైవేటు పరిశ్రమలను కూడా ఇందులో చేర్చినట్టు చెప్పారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌ను మరింత ముందుకు తీసుకుపోతుందని, ఈ కంపెనీలను ప్రోత్సహిస్తుందని తెలిపారు.

భారతదేశ రక్షణవ్యవస్థ అద్భుతమైనదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రభుత్వం, రక్షణ ఉత్పత్తుల తయారీ పరిశ్రమ ఉమ్మడి కృషితో ముందుకుసాగుతున్నదన్నారు. ప్రస్తుతం సాగుతున్న సంయుక్త కృషిని అభినందిస్తూ మంత్రి ఇది రక్షణ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోతుందన్నారు. ఈ రంగంలో సుస్థిర ప్రగతికి పరస్పరం సహకరించుకుంటూ ముందుకు పోవాలని మంత్రి సూచించారు.

ఎయిరోస్పేస్, రక్షణ రంగం ప్రస్తుతం 80,000 కోట్ల రూపాయల విలువగలదని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.ఇందులో ప్రైవేటు రంగం భాగస్వామ్యం 17,000 కోట్ల రూపాయలని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వశాఖ దార్శనికత భారత రక్షణ, ఎయిరోస్పేస్ రంగం సామర్థ్యాలను ప్రపంచానికి చూపే ప్రయత్నం రక్షణ మంత్రిత్వశాఖ చేస్తుందడం దాని దార్శనికతకు అద్దం పడుతున్నదన్నారు. తక్కువ ఖర్చుకాగల అత్యధునాతన ఉత్పత్తులను తయారుచేస్తే రక్షణమంత్రిత్వశాఖ దార్శనిక లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆయన అన్నారు. ఉన్నత స్థాయి ఉత్పత్తులు అవి తయారు చేసే దేశాన్ని ప్రతిబింబిస్తాయని అంటూ రక్షణమంత్రి, తక్కువ ఖర్చు కాగల నాణ్యమైన ప్రత్యేకతతో కూడిన అధునాతనసాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఉత్పత్తులను తయారు చేయాల్సిందిగా పి

రక్షణ,ఎయిరోస్పేస్ రంగంలో అద్భుతనైపుణ్యాలను సాధించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకున్నట్టు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. తద్వారా ప్రధానమంత్రి దార్శనికత అయిన ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. రక్షణ ఉత్పత్తుల రంగంలో స్వావలంబన సాధించేందుకు దేశీయ ఉత్పత్తుల జాబితా రూపొందించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. రక్షణ మంత్రిత్వశాఖలో డిఫెన్స్ ఇన్వెస్టర్ సెల్ ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రక్షణరంగంలో పెట్టుబడి అవకాశాలు, ప్రొసీజర్లు, ఇతర రెగ్యులేటరీ అవసరాలకు సంబంధించిన సందేహాలకు సమాధానాలు ఇచ్చేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దేశీయ పోర్టల్ శ్రీజన్ గురించి ప్రస్తావించారు. త్రివిధ దళాలకు అవసరమైన రక్షణ పరికరాలకు సంబంధించిన సమాచారం అందించేందుకు వన్ స్టాప్ పోర్టల్‌ను ఏర్పాటుచేసినట్టు మంత్రి తెలిపారు.

రక్షణరంగంలో ఐపిఆర్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి రక్షణమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ఎక్సలెన్స్ అవార్డుల ద్వారాఇది ప్రాముఖ్యత సంతరించుకున్నట్టు ఆయన చెప్పారు.

సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేయాలని అమెరికా కంపెనీలను ఆహ్వానించిన - రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:భారతదేశంలో తయారీ యూనిట్లను స్థాపించాలని, ఎటువంటి హాని, అనిశ్చితి లేకుండా ప్రపంచ సరఫరా వ్యవస్థను సృష్టించడానికి భారతీయ పరిశ్రమల తో సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేయాలని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అమెరికా కంపెనీలను ఆహ్వానించారు. గుజరాత్ లోని గాంధీనగర్ లో జరిగిన 12వ డిఫెక్స్‌పో లో భాగంగా ఆమెరికా-భారత్ వాణిజ్య మండలి (యు.ఐ.బి.సి) మరియు భారత రక్షణ ఉత్పత్

తిమిరంతో సమరం - దివ్య దీపావళి

జీవితాల్లో అలుముకున్న చీకటితో పోరాడి వెలుగులు నింపే దివ్య చరితావళి దీపావళి. హిందువులు జరుపుకునే పెద్ద పండుగల్లో దీపావళి ఒకటి. ఈ పేరు వినగానే ప్రతి ఒక్కరికీ దీపాల వెలుగులు, క్రాకర్ల మోతలు, తియ్యని మిఠాయిలు గుర్తొస్తాయి. అందుకే ఈ పండగ కోసం ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా చిన్నారులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ధర్మాన్ని రక్షించడం కోసం ప్రతీ యుగంలో జన్మిస్తూనే ఉంటానని భగవద్గీత నాలుగో అధ్యాయం ఎనిమిదో శ్లోకంలో శ్రీకృష్ణపరమాత్మ పేర్కొనిన విధముగా

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే!

చెడుపై మంచి సాధించిన విజయానికి తార్కాణంగా పేర్కొనవచ్చు సాధారణంగా హిందువులే కాక, ఒక్క దీపావళిని మాత్రం సిక్కులు, జైనులు, బౌద్ధ మతస్తులు కూడా ఘనంగా జరుపుకుంటారు. ఈ దీపావళిని ఐదు రోజుల పాటు జరుపుకునే సంప్రదాయం కొందరిది. ఈ సందర్భంగా ఈసారి దీపావళి పండుగ ఎప్పుడొచ్చింది.. ఎందుకని ఈ పండుగను ఐదు రోజుల పాటు జరుపుకుంటారు. దీపాల పండుగ ప్రత్యేకతలేంటనే విషయాలను తెలుసుకుందాం. ఈసారి దీపావళి పండుగ తేదీపై కొంత గందరగోళం నెలకొంది. తిథి, నక్షత్రం ప్రకారం ఈ నెల 24న సోమవారం రోజున దీపావళి జరుపుకోవాలని చెబుతుంటే. మరికొందరు 25వ తేదీ జరుపుకోవాలని చెబుతున్నారు. అయితే శాస్త్రం ప్రకారం అమావాస్య రాత్రి తిథి ఉన్నందున అప్పుడే దీపావళి జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. అక్టోబర్ 24వ తేదీనే చతుర్దశి తిథి సాయంత్రం 5 గంటలలోపు ఉందని, ఆ తర్వాత అమావాస్య ప్రారంభమవుతుంది. అక్టోబర్ 25న మంగళవారం సాయంత్రం దాదాపు 4:20 గంటలకు అమావాస్య తిథి పూర్తవుతుంది. ఆ తర్వాత పాడ్యమి ప్రారంభమవుతుంది. ఈ పవిత్రమైన రోజున లక్ష్మీదేవికి పూజలు చేసి, దీపాలు వెలిగించాలి. ప్రతి సంవత్సరం నరక చతుర్దశి రోజున దీపాలను వెలిగించాలనే సంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. మరోవైపు ఇదే రోజున యమ ధర్మరాజుకు కూడా ప్రత్యేక పూజలను చేస్తారు. వీటన్నింటి సంగతి పక్కనబెడితే ఈ పర్వదినాన మహిళలందరూ దీపాలను వెలిగించాలంటారు. పురాణాల ప్రకారం, శ్రీకృష్ణుని సతీమణి సత్యభామ నరకాసురుడు అనే రాక్షసుడిని వధించినందున దాదాపు 16 వేల మందికి పైగా స్త్రీలు ఆ రాక్షసుడి నుండి విముక్తి పొందారట అందుకే ప్రజలంతా ఆనందంతో నరకచతుర్దశి రోజున దీపాలు వెలిగించి, బాణ సంచాకాల్చి సంబరాలు జరుపుకున్న నేపథ్యం, అప్పటినుంచి ప్రతి సంవత్సరం నరకచతుర్దశి రోజున దీపాలను వెలిగించే పూర్వకాలం నాటి నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. మరోవైపు ఇదే రోజున యమ ధర్మరాజుకు కూడా ప్రత్యేక పూజలను చేస్తారు. నరకచతుర్దశి రోజున కొందరు దీపాలను వెలిగించడంతో మినీ దీపావళిగా కనిపిస్తుంటుంది. ఇలా వెలిగించే దీపాన్ని యమదీపం అంటారు. ఈ దీపాన్ని వెలిగించడంవల్ల దుష్టశక్తులు తొలగిపోతాయని నమ్ముతారు.

నరకచతుర్ధశి :

నరకచతుర్ధశి రోజున యమ ధర్మరాజుని పూజించి, యమదీపం వెలిగించి మృత్యుంజయులై ఉండాలని కోరుకుంటారు. నరకచతుర్ధశి రోజున ప్రతిఒక్కరూ వేకువనే నిద్రలేచి, ఇల్లంతా శుభ్రం చేసుకుని, తలస్నానం చేసి, నూతన వస్త్రాలను ధరించి ఇంట్లోని ఐదు ప్రదేశాల్లో దీపాలను వెలిగించాలనీ, తదనంతరం టపాసులు కాల్చి పండుగ జరుపుకోవాలంటారు. దీపావళి పండుగ ఉద్దేశ్యం పూర్వీకులను ఈ దీపాలతో ఆహ్వానం పలకడం, బాణ సంచా కాలుస్తూ వారికి స్వాగతం పలుకుతున్నట్లు అర్థం. టపాసులు కాలుస్తూ వారికి నింగి నుంచి దారి స్పష్టంగా కనిపించేలా చేయడమే ఈ పండుగలోని పరమార్థమని పండితులు చెబుతుంటారు. మరో కథనం ప్రకారం.. నరక చతుర్ధశి రోజున దీపాలను వెలిగించడం వల్ల ఆ దీపాలు యమ లోకంలో ఉన్న పెద్దలకు నరకం నుంచి విముక్తి కల్పించి, స్వర్గానికి వెళ్లే మార్గం సుగమం ఔతుందంటారు. యమలోకంలో మొత్తం 84 లక్షల నరకాలుంటాయని, వాటి నుంచి విముక్తి పొందేందుకు ఈ దీపారాధన ఎంతో పవిత్రమైనదిగా పరిగణిస్తారు. మనదేశంలో కొన్ని ప్రాంతాలలో దీపావళిని ఐదురోజుల పండుగగా జరుపుకోవడం ఆనవాయితీగా, ఐదు ప్రత్యేక దీపాలను వెలిగిస్తారు. ధనత్రయోదశి, నరకచతుర్దశి, దీపావళి, బలిపాడ్యమి, యమ ద్వితీయ రోజుల్లో దీపారాధన చేసి వేడుకలను జరుపుకుంటారు. అయితే ప్రతి ఒక్కరూ మట్టి ప్రమిదల్లోనే దీపాలను వెలిగించాలనీ పండితులు ఉవాచ. ఈ సమాచారం పూర్తిగా మత విశ్వాసాలపై ఆధారపడి ఉంటాయన్నది గమనించాలి. ఈ ఏడాది దీపావళి ఎప్పుడు జరుపుకోవాలన్నది అందరికి వస్తున్న ధర్మసందేహం. 24వ తేదీన దీపావళి పండుగ, ధనలక్ష్మి పూజలూ ఆ రోజే స్పష్టం చేస్తున్న పండితులు. ఈ ఏడాది దీపావళి రోజున సూర్యగ్రహణం వచ్చింది. 27 ఏళ్ల తర్వాత ఇలాంటి అరుదైన సంఘటన ఏర్పడబోతోంది. సూతక కాలం ప్రారంభమవుతుందనీ, ముఖ్యంగా వ్యాపారులు పాడ్యమి పర్వదినాన లక్ష్మీ పూజ చేస్తారు. ఆ మరునటి రోజు గోవర్ధనుని పూజిస్తారు. ఇంతకు ముందు 1995వ సంవత్సరంలో గ్రహణం ఏర్పడింది. ఆ సమయంలో కూడా ఒకే రోజున దీపావళి, సూర్యగ్రహణం వచ్చాయి. మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఇది రిపీట్ అవ్వబోతోంది. అదే విధంగా కార్తీక పౌర్ణమి రోజున అంటే నవంబర్ 8వ తేదీన చంద్ర గ్రహణం కూడా ఏర్పడనుంది. అయితే ఈ సూర్యగ్రహణ ప్రభావం దీపావళి పండుగపై ఏ మాత్రం ఉండదని పండితులు చెబుతున్నారు. ఈ సమయంలో లక్ష్మీ పూజలను చేసుకోవచ్చని సూచిస్తున్నారు. దీపావళిపండుగ సెలవుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 24వ తేదీన (సోమవారం) సెలవు దినంగా ప్రకటించింది. కాగా, సెలవును 25వ తేదీ నుంచి 24వ తేదీకి మార్చినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

దీపావళిపండుగ వైశిష్ట్యం:

దీపావళి పండుగకు పురాణ ప్రాముఖ్యమే కాకుండా, చారిత్రక ప్రాధాన్యత కూడా ఉంది. ఈ పండుగలో అంతర్లీనంగా అనేక కర్తవ్యాలు గోచరిస్తాయి. వాటిలోని అంతస్సూత్రం మాత్రం ఒక్కటే అదే మానవత్వం. ఆబాలగోపాలాన్నీ అలరించే ఈ పండుగ కేవలం మనదేశంలోనే కాకుండా వివిధ దేశాలలోనూ జరుపుకుంటారు. ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలలో వివిధ రకాలుగా దీపావళి పండుగ జరుపుకుంటారు. ఇక తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాలలో జరుపుకునే పండుగ దాదాపు ఒకేలా ఉంటుంది. గుజరాత్ రాష్ట్రంలో దీపావళి నుండి నూతన సంవత్సర ఆరంభమౌతుంది. రకరకాల పిండివంటలతో లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతారు. మహారాష్ట్రలో లక్ష్మీపూజ, గణేష్‌పూజ వైభవంగా జరుపుకుంటారు. దీపావళిరోజు లక్ష్మీదేవి తమ ఇళ్ళలోకి వస్తుందని ఉత్తర భారతీయుల నమ్మకం. ఇదే ఆచారంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వ్యాపార సంస్థలు అన్నికూడా, వెండి, బంగారు నగలు అమ్మేదుకాణాదారులు, బట్టలు, చీరలు అమ్మే వ్యాపారులు ఒకరిని మించి ఒకరు దుకాణాలను రంగురంగుల బంతి, చామంతిపూలతో, దేదీప్యమానమైన దీపకాంతులతో అలంకరణ చేసి, లక్ష్మీపూజను నిర్వహించి, మిఠాయిలు పంచడం, అనంతరం బాణాసంచా కాల్చడం ఆనవాయితీగా వస్తున్న ఆచారంగా చెప్పవచ్చు. పశ్చిమబెంగాల్, ఒరిస్సాలోని తూర్పుప్రాంతంవారు దీపావళి రోజున కాళీపూజను ఘనంగా జరుపుతారు. పంజాబ్ లో దీపావళి తర్వాత రోజును 'టిన్నో'గా వ్యవహరిస్తారు. రాజస్తాన్‌లో దీపావళి 'హీడ్' పూజచేస్తారు. హీడ్ అంటే మట్టితోచేసిన చిన్న కుంపటలాంటిది. అందులో చిన్నచితుకులు వేసి మంట రాజేస్తారు. ముగ్గులతో సుందరంగా అలంకరించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమం నిర్వహిస్తారు. తమిళనాడులో తెల్లవారుజామున లేచి నరకచతుర్ధశి జరుపుతారు. ఎంత పేదవారయినా సరే ఆడపిల్లలను పుట్టింటికి పిలిచి సత్కరిస్తారు. దక్షిణ భారత దేశంలో మూడురోజులపాటు 'దీపావళి' జరుగుతుంది. మొదటి రోజు 'నరకచతుర్ధశి', రెండవరోజు దీపావళి అమావాస్యగా ప్రతి ఇంటిలోనూ లక్ష్మీపూజ చేసి, ఇంటిప్రాంగణం నలువైపులా రకరకాల రంగుల్లో ఉన్న మట్టిప్రమీదలతో దీపాలంకరణ చేసి బాణాసంచాకాల్చడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తుంటారు. నేటి ప్రపంచీకరణ నేపథ్యం హిందూవులు ఈ ఆచార సంప్రదాయాలను ఒక్క భారతదేశానికే పరిమితం కాకుండా, వివిధ దేశాలలోనూ ఈ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. పొరుగుదేశాలైన బర్మా, మలేషియా, చైనా, నేపాల్, శ్రీలంక, జావా, బలి, సుమిత్రా ద్వీపవాసులు, మలేషియా, థాయ్‌ల్యాండు, కాంబోడియా, వియాత్నం, ఇండోనేషియా, మారిషస్ దేశాలలో కూడా ఆయాదేశాల ఆచారవ్యవహారాలకు లోబడి దీపావళి పండుగ జరుపుకుంటారు. అయితే అందరు పండుగ సంబరాలలో గుర్తించాల్సిన విషయమేమంటే, బాణాసంచా తయారీలో ఎక్కువగా ఉపయోగించే పెర్కొరేట్ రసాయనాలు నీళ్ళలో కరగడం వలన నదులు, సరస్సులు కాలుష్య కాసారాలుగా మారిపోతాయి. తద్వార సాగునీరు, త్రాగునీరు కలుషితం కావడమే కాకుండా వాటిలో జీవించే జలచరాదులు సైతం మరణించే అవకాశం ఉంటుంది. కనుక మనందరం పండుగ సంబరాలు జరుపుకోవడం ఎంత ముఖ్యమో! అదే విధంగా ఆ పండుగలను విచక్షణతో ఒకింత దృష్టిని పెట్టడం కూడా అంతే అవసరమన్న సత్యాన్ని గుర్తించి శబ్దకాలుష్యంతో మంచాన బారీనపడిన వృద్ధులను, అప్పుడే పుట్టిన పసిపిల్లలను, ఇంకా వాయుకాలుష్యం, నీటికాలుష్యాన్ని సైతం దృష్టిలో ఉంచుకోవడం ద్వారా పండుగ జరుపుకోవచ్చు.

కార్తీకమాసారంభం:

ఈమాసంలో శివునికి కేదారేశ్వర వ్రతం హిందువులు ఆచరించే ఉత్కృష్టమైన వ్రతము. కార్తీకమాసములో చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్నరోజు కార్తీక పౌర్ణమి వస్తుంది. ఈరోజు ఇంటిల్లిపాది కఠోర ఉపవాసాలుండి కేదారేశ్వరుని రూపంలోను శివుడిని ధ్యానిస్తారు. ఈ నోము నోచుకున్నవారికి అష్టైశ్వర్యాలకు, అన్నవస్త్రాలకు లోటుండదని భక్తులకు అపారమైన నమ్మకం. వ్రతం పూర్తి చేసిన అనంతరం నక్షత్రదర్శనం చేసుకుని స్వామికి నివేదించిన వాటినే ప్రసాదంగా తీసుకుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కార్తీక సోమవారం ప్రత్యేక ఆచారాలు మరియు ఉపవాసాలు పాటించబడతాయి. కార్తీకమాసం అనగానే వనభోజనాల హడావిడి మొదలౌతుంది. ఊరూవాడా సందడిగా ఉంటుంది. "కార్తీక పురాణం"లో కార్తీక పౌర్ణమినాడు నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు లిఖితమైంది. ఉసిరిచెట్టు కింద కార్తీక దామోదరునిగా ప్రఖ్యాతుడ్కెన శ్రీహరి ప్రతిమను ప్రతిష్ఠించి, ఉసిరికలతో హరిని పూజించి, గోవింద నామస్మరణ చేస్తూ షోడశోపచారాలతో పూజించి ఆనక వనభోజనాలు చేశారు. అలా పూర్వం మహర్షులు ఆచరించిన కార్తీక వనభోజనాలు ఇప్పటికీ ఏర్పాటు చేసుకుంటున్నాం. నలుగురితో కలిసి ఆనందిస్తున్నాం.

కార్తీకమాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యం:

కార్తీకమాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనభోజనాలు మనకు చాటిచెబుతున్నాయి. దేశ సంస్కృతి సంప్రదాయాలను,హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నాం. ఇందులో భాగమే కార్తీకమాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం. దీనినే కార్తీక వనభోజనాలుగా పేర్కొంటారు.

వనభోజనాల రీత్యా పెరిగే ఆత్మీయతానురాగాలు:

ఇలా వనభోజనం చేయడంవల్ల ఆధ్యాత్మిక ఫలితాలు, ఆరోగ్యంతో పాటు ప్రజల్లో ఆత్మీయతానురాగాలు పెంపొంది సామాజిక సామరస్యతకు, సమైక్యతకు దోహదం చేస్తుంది. ఆనందానికి సంకేతం పచ్చదనం, దాన్ని పంచుకుంటూ ఆనందాన్ని మనసులో నింపుకొంటూ చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఆటపాటలతో, నృత్య గీతాలతో ఆనందంగా గడుపుతారు. వనంలోకి వెళ్ళి ఆ ఉసిరి చెట్టు కింద, తులసి బృందావనంలో చక్కగా వంట చేసుకుని, పరమేశ్వరుడికి మహా నైవేద్యం పెట్టి, అందరూ ఒక్కటిగా నిలబడి అన్నం తిని, ఆ ప్రకృతి అనుగహాన్ని, పరమాత్మ అనుగహాన్ని పొంది ఇంటికి తిరిగి రావడాన్ని వన భోజనమని అంటారు. వనభోజనం ఎందుకు నిర్దేశించారో ఆవిధంగా ఆచరించాలి. అంతేతప్ప చేయకూడని పనులకోసం వనభోజనాలకు వెళ్ళడం సరికాదు. సాంప్రదాయాన్నునుసరించి, పరిమితులకులోబడి నరకచతుర్ధశి, దీపావళి, కార్తీకమాసం పండు గలు జరుపుకుందాం. శ్రీమహాలక్ష్మి, పరమేశ్వ రుడైన మహాశివుని అనుగ్రహానికి పాత్రులవుదాం.

శుభం భూయాత్!
సర్వేజనాః సుఖినో భవంతు!

-శారద శృంగేరి
94902 61119

దీపావళి పర్వదిన విశిష్టత

భారతదేశం వసుదైక కుటుంబం పురాణకాలం నుండి ఆచార సంప్రాదాయలకు పుట్టినిల్లు.అటువంటి ఆచారాలలో మనం పాటించే వాటిలో పండుగలు ముఖ్యమైనవి.అలాంటి పండుగలలో దీపావళి ఒకటి .జగతిని జాగృత పరచే చైతన్యదీప్తుల శోభావళి దీపావళి.

ఈ దీపావళి పండుగ ఆశ్వీయుజ మాసం చతుర్ధశి నాడు నరక చతుర్ధశిగా మరుసటి దినం అమవాస్యనాడు దీపావళిగా జరుపుకుంటారు. ద్వాపరయుగం నుండి ఈ పండుగ జరుగుతుంది. పండుగ పూర్వకథని గమనిస్తే కృతయుగంలో హిరణ్యాక్షుడు అనే రాక్షసుడు వర గర్వంతో సాధుజనులను పీడించేవాడు.తన అహంకారంతో భూదేవిని ఎత్తుకెళ్ళి పాతాళంలో దాచాడు.ఆగ్రహించిన విష్ణుమూర్తి దశవాతారాలలోని మూడవ అవతారం అయిన వరాహస్వామి అవతారంలో వెళ్ళి పాతాళంలో హిరణ్యాక్షుడుతో యుద్ధం చేసి భూదేవిని రక్షించాడు.అప్పుడు వరాహస్వామి భూమాత మోహానికి గుర్తుగా వారికి జన్మించినవాడు నరకాసురుడు. వరాహస్వామి భూమాత నిషిద్ధసమయంలో కలవడం వలన అసురసంధ్యా సమయంలో జన్మించడంతో నరకాసురుడికి పుట్టుకతో రాక్షస లక్షణాలతో జన్మించాడు.ఇది తెలిసిన భూమాత అతన్ని విష్ణుమూర్తి సంహరిస్తాడని తన బిడ్డ చావు తన చేతిలోనే ఉండాలని వరం విష్ణుమూర్తి వద్ద వరం తీసుకుంటుంది.తర్వాత నరకాసురుడిని జనకుడు అనే రాజుకి అప్పజెప్పి విద్యాబుద్ధులు నేర్పించమంటుంది భూమాత.జనకుడు నరకాసురుడికి మంచి విద్యాబుద్ధులు నేర్పించి రాజును చేస్తాడు. నరకుడు కామాఖ్యను రాజధానిగా చేసుకొని ప్రాగ్జ్యోతిష్యపురము (ప్రస్తుతం అది అస్సాంలోని గౌహతి ప్రాంతం.) అనే రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు. కామాఖ్యలోని అమ్మవారిని తల్లిలాగ భావిస్తు చక్కగా పూజచేసేవాడు.తన రాజ్యములోని ప్రజలందరిని ఎంతో చక్కగ పరిపాలించేవాడు.ఈ విధముగా కొన్ని యుగాలు గడిసిపోయాయి.తర్వాత ద్వాపరయుగములో, అతనికి పక్క రాజ్యమైన శోణితపురముకు రాజైన 'బాణాసురునితో 'స్నేహము ఏర్పడుతుంది.బాణాసురుడు స్త్రీలోలుడు.వారిపై బలాత్కారం చేసేవాడు.అతని దృష్టిలో స్త్రీ ఒక భోగవస్తువు.అతనితో నరకాసురుడు స్నేహం చేశాడు.అతని ప్రభావము చేత నరకాసురుడు మెల్లగా అమ్మవారి పూజ ఆపివేశాడు.ఇంకా అతనిలో పుట్టుకతో వచ్చిన రాక్షస లక్షణాలు బయటకి వచ్చాయి.నరకాసురుడు కామ పిశాచి అయ్యి ప్రపంచములోని ఇతర రాజ్యాల మీద దండయాత్ర చేసి ఆయా రాజ్యాలలోని రాజకుమార్తెలందరిని బలవంతముగా ఎత్తుకొచ్చి తన రాజ్యములో బంధించి వివాహమాడదలిచాడు.ఆ విధముగా 16,0000 మంది రాకుమార్తెలను బంధించాడు. వరాహస్వామి దేవేరి-భూదేవికి కలిగిన సంతానమే 'నరకాసురుడు'. దేవపుత్రుడే అయినా.. పుట్టిన వేళా విశేష ఫలితంగా నరకాసురుడిలో రాక్షసత్వం నిండిపోతుంది. తరువాతి కాలంలో నరకాసురుడు 'కామ రూపాధిపతి'గా మారతాడు. తనను తాను అత్యంత బలవంతుడిగా భావించుకుంటాడు. వరగర్వంతో సకల లోవాసులను... దేవతలనూ విడిచి పెట్టకుండా అందరినీ హింసించడం ప్రారంభిస్తాడు. .దీంతో నరకాసురుడి ఆగడాలనుంచి రక్షించమని బాధితులు దైవాన్ని స్మరిస్తారు. చివరి? నరకాసురుడు స్వర్గంపై దండయాత్ర చేస్తాడు. స్వర్గాధిపతి ఇంద్రుడిని తరిమివేసి స్వర్గాన్ని ఆక్రమిస్తాడు.ఈ విధంగా నరాకాసురుడు కృతయుగం నుండి ద్వాపర యూగం వరకు అందరినీ హింసించసాగాడు.

ద్వాపర యుగంలో విష్ణుమూర్తీ శ్రీకృష్ణుడుగా భూదేవి సత్యభామగా జన్మించారు.నరకాసురుడు యొక్క దుశ్చర్యలు మితిమీరి పోవడంతో శ్రీకృష్ణుడు సత్యభామ.సమేతుడై నరకుడిపైకి యుద్ధానికి వెళ్ళాడు.వారి మధ్య యుద్ధం భయంకరంగా సాగింది.

నరకాసురుడి బాణం తగిలి శ్రీకృష్ణుడు మూర్ఛపోతాడు. అప్పుడు సత్యభామ నరకాసురుడితో ఘోర యుద్ధం సాగిస్తుంది. ఇలా ఈ భీకర యుద్ధంలో సత్యభామ చేతిలో నరకాసురుడు మరణించాడు. అప్పుడు సత్యభామకి కృతయుగంలో వరాహస్వామి తనకి జన్మించినవాడు నరకాసురుడు. అని తన బిడ్డను తానే చంపానని దుఃఖించి నా కుమారుడిని ఈ లోకం గుర్తుంచుకునేటట్లు చేయమని శ్రీకృష్ణుడిని కోరందంతో నరకాసురుడు ఆశ్వయుజ బహుళచతుర్ధశి నాడు అంతమవ్వడంతో ప్రతియేడు ఆశ్వయుజమాసంలో వచ్చే చతుర్ధశిని నరకచతుర్ధశిగా జరుపుకుంటారని ఆయన సత్యభామకి వరమిచ్చాడు.

నాటి నుండి తమ కష్టాలు తొలిగి పోయాయని సంతోషించి ప్రజలు అమవాస్య ముందురోజు నరకచతుర్ధశిగా మరునాడు అమవాస్య రోజు దీపావళిగా దీపాలను వెలిగించి సంబరాలను జరుపుకుంటారు. అప్పటి నుంచి 'దీపావళి' పండుగ జరుపుకోవడం మన ఆచారమైనట్లు మన పురాణాలకథనం.ఈ విధంగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటారు.

పండుగ నీతి: పిల్లలు పెడద్రోవ పట్టినప్పుడు తల్లిదండ్రులు వారిని శిక్షించి మంచి తెలపవచ్చని, అలాగే చెడ్డవారితో స్నేహం చేయరాదని,దుష్టులకు అంతం తప్పదని తెలుపుతుంది.

దీపావళి శుభాకాంక్షలతో....

-డి.అమీర్
9642480702

అక్షర యోధుడు వినోద్‌కు వీడ్కోలు

కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా , అక్టోబర్ , 22 : వేములవాడ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద శనివారం నవ తెలంగాణ సీనియర్ రిపోర్టర్ వినోద్ అన్నకు డబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు . ముందుగా రెండు నిమిషాలు మౌనంపాటించారు . ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వినోద్ అన్న ఆయన కథనాలతో విశేషమైన ప్రజల్లో గుర్తింపు పొందారు . ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు . వార్తల విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న అన్న వివరించి చెప్పేవాడు , అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం తీరని లోటు .. టీయూడబ్ల్యూజేహెచ్ 143 పక్షాన వారి కుటుంబానికి ప్రెస్ క్లబ్ పక్షాన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు . ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం , ప్రెస్ అకాడమీ ద్వారా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని పెద్దదిగా ఉండి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని , జిల్లా మంత్రి కేటీఆర్ , ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ , టి యు డబ్ల్యూ జిహెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ను కోరారు . ఆయన వార్త కథనాలు తోటి జర్నలిస్టులకు స్ఫూర్తి . వినోదన్న కలం యోధుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి పాశం , మహమ్మద్ రఫీ , సయ్యద్ అలీ , ఒడియాల వేణు , సిహెచ్ దేవరాజ్ , దూస రాజేందర్ , ఎస్ వేణు , సంటి రాజేందర్ , బండి రజనీకాంత్ , సాయి , బండి శ్రీకాంత్ , అసీం , వెంకటేష్ , షబ్బీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

-శ్రీ మంటప హనుమాన్ సేవాసమితి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): శ్రీ మంటప హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో నిర్వహించ బడుతున్న అన్నదాన కార్యక్రమం నేటికి 12వ రోజు నేడు అన్నార్తులకు అన్నదానం చేయడం జరిగిందని తెలియజేశారు.నిత్యాన్న దాతలు నగుబోతు రవీందర్ , కట్కూరి శ్రీనివాస్ శనివారం అన్నదాత సిద్దంశెట్టి వేణుమోహన్ డ్రెస్సెస్ సిద్దంశెట్టి లచ్చన్న జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం బుస్సు శ్రీనివాస్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్ , సిరిసిల్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం సత్తయ్య , ఆర్యవైశ్య కొత్తసత్రం అధ్యక్షులు తాటికొండ పవన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కటకం కిషన్ ,బుస్సా దశరథనీ , నగుబోతు రవీందర్ , ఆర్గనైజర్లు చకినాల అశోక్, కొమ్మ శంకర్,సిద్దంశెట్టి వేణు, కట్కమ్ జనార్దన్, దైత సతీష్ ఉప్పలంచ సత్యనారాయణ

సమ సమాజ స్థాపనకు..శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కృషి అమోఘం..!

-విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, అక్టోబర్ 22:సమ సమాజ స్థాపన కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయ ంమని. .పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజా సేవ కోసం పరితపించే పోలీసులకు ఎల్లప్పుడూ ప్రజలు సలాం చేస్తారని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగా ణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కమిషనర్ సత్యనా రాయణ ఇచ్చిన పిలుపు మేరకు.. పోలీసు హెడ్ క్వార్టర్స్ లో సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 50మంది ఎంఐఎం పట్టణ శాఖ కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. రక్తదానం విజయవంతం చేయడానికి ఎంఐఎం పార్టీ ద్వారా కార్యకర్తలను ప్రోత్సాహించిన గులాం అహ్మద్ హుస్సేన్ ను.. ముందుకొచ్చిన పార్టీ కార్యకర్తలను నగర ఎసిపిలు తులా శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, సిఐలు సతీష్, లక్ష్మీబాబు, దామోదర్ రెడ్డి, విజ్ఞాన్ రావు, ఎస్సై శ్రీనివాస్, మహేశ్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విధి నిర్వహణ లో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. రక్తదానం చేసిన ఎంఐఎం కార్యకర్తలకు పోలీసు అధికారులు.. డాక్టర్ హమీద్ హుస్సేన్ లు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. శాంతియుత సమాజ నిర్మాణం కోసం పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుందని అనడానికి తెలంగాణ రాష్ట్రమే నిదర్శనం అని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఎంఐఎం పార్టీ జోహార్లు అర్పిస్తోందన్నారు. సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అందుకు కారణం పోలీసులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, నాయకులు హాఫిజ్ ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్ బాండ్, బాస్, ఇమ్రాన్ ఖురేషి, కరీంఖాన్, అప్సర్ ఖురేషి, ఇలియాజ్, అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వినోద్ రావుకు ఘన నివాళి

-వినోద్‌రావు కుటుంబాన్ని ఆదుకుంటాం...

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22: (నేటినిజం ప్రతినిధి): సీనియర్ పాత్రికేయులు కారంగుల వినోద్ రావు (45) ఇటీవలే అకాల మరణానికి గురయ్యారు. కొనరావుపేట మండలం బావసాయిపేట గ్రామానికి చెందిన కారంగుల వినోద్ రావ